## విలేకరులు కావలెను

పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463





# తీన్మార్

నేటి వాస్తవాలు ...

తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com


## తీన్మార్ ప్రేరణ ప్రశ్న..

సమాజంలో అడుక్కునే వాళ్ళ పట్ల..
ఆనాధల పట్ల ప్రభుత్వాలు
పట్టించుకోవెందుకని..?
వారికి ఓటు ఉండదనా..?
వారు ఎవరినీ ప్రశ్నించరనా..

రెడ్డి. శేఖర్
ఎడిటర్,
తీన్మార్ దినపత్రిక


ములుగు | సంపుటి : 02 | సంచిక : 98 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 09 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




**విలేకరులు కావలెను**

పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్

నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

**తీన్మార్ ప్రేరణ ప్రశ్న..**

సమాజంలో అడుక్కునే వాళ్ళ పట్ల..
ఆనాధల పట్ల ప్రభుత్వాలు
పట్టించుకోవెందుకని..?
వారికి ఓటు ఉండదనా..?
వారు ఎవరినీ ప్రశ్నించరనా..



రెడ్డి. శేఖర్
ఎడిటర్,
తీన్మార్ దినపత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 98 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 09 జూన్ 2023 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



2లో

## రాగల 48 గంటల్లో వర్షాలు

తెలంగాణలో నేడు రేపు ఉరుములతో కూడిన వర్షాలు, ప్రకటించిన వాతావరణ శాఖ



2లో

## యాట కూర తిన్నాక తోటకూర తింటే ఎట్లుంటది : మంత్రి కేటీఆర్

భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ వాఖ్యలు



2లో

## నేడు మంచిర్యాలలో పర్యటించనున్న కేసీఆర్

**కలెక్టరేట్ భవనంతో పాటు జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభం**


**అనంతరం భారీ బహిరంగ సభ**

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్ మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నారు. నూతన కలెక్టరేట్ భవనంతో పాటు జిల్లా పార్టీ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ప్రసంగిస్తారు. కేసీఆర్ సభకు భారీగా జనసమీకరణ చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి. సభ ఏర్పాట్లను జిల్లా ఎమ్మెల్యేలు, అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

- తీన్మార్ న్యూస్, మంచిర్యాల

ములుగు నియోజకవర్గం ఎమ్మెల్యే డా. దనసరి అనసూయ (సీతక్క) బుధవారం జరిగిన కేటీఆర్ పర్యటనలో భాగంగా చేసిన వాఖ్యలను తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఇక్కడ జరిగిన సభలో అధికార పార్టీ వర్గానికి.. ప్రతిపక్షం పార్టీ ఎమ్మెల్యే కి మధ్య మాటల యుద్ధం జరిగింది. ఈ సందర్బంగా కేటీఆర్ అన్న మాటలకూ క్షమాపణలు తెలపాలంటూ డిమాండ్ చేస్తున్నారు. సేవ చేస్తే కక్ష కడుతున్నారా అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అధికార సభలో రాజకీయ ప్రసంగాలెంటని ప్రశ్నించారు. రాబోయే కాలంలో రాబోయే ఎలక్షన్ల ద్వారా ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఒక ప్రకటనలో తెలియచేశారు.

- తీన్మార్ న్యూస్, ములుగు






# కేటీఆర్ సభలో వాఖ్యలకు సీతక్క కౌంటర్

## ములుగు ప్రాంత ప్రజలకు కేటీఆర్ క్షమాపన చెప్పాలి

ఉద్యమాలు మావి రాజభోగాలు మివా..?

నియోజకవర్గంలోని సమస్యలను ప్రశ్నించడం తప్పెలా అవుతుంది

సేవ చేస్తున్నా.. సమస్యల పరిష్కారం కోరుతున్నా..

ప్రతిపక్ష ఎమ్మెల్యే అయినందుకేనా నా పైన కక్ష : సీతక్క

నియోజకవర్గ ప్రజలే నా బలం

ఊపిరి ఉన్నంత వరకు ప్రజా సేవలోనే ఉంటా

ములుగు ఎమ్మెల్యే సీతక్క

వివరాలు 2లో..



2లో..

# నకిలీ విత్తనాల గుట్టు రట్టు

వరంగల్‌లో భారీ మొత్తంలో

నకిలీ విత్తనాలను సీజ్, 15 మంది నిందితుల అరెస్ట్

12 వందల టన్నుల నకిలీ విత్తనాలను

స్వాధీనం చేసుకున్న పోలీసులు

**వరంగల్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):** గురువారం పోలీసులు వరంగల్ లో నకిలీ విత్తనాల ముఠా గుట్టు రట్టు చేశారు. భారీ మొత్తంలో నకిలీ విత్తనాలను సీజ్ చేశారు. 15 మంది నిందితులను అరెస్టు చేశారు. రూ. రెండు కోట్లకుపైగా విలువచేసే పత్తి నకిలీ విత్తనాలను సీజ్ చేశారు. 12 వందల టన్నుల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రింట్ మిషన్, బ్యాగ్స్, పేపర్స్, క్యూ ఆర్ కోడ్ తదితర వాటిని స్వాధీనం చేసుకున్నారు. పత్తి విత్తనాలను శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేయకుండా కేవలం జిన్నింగ్ మిల్లులోంచి తీసుకుని వాటికి రంగేసి పెద్ద మొత్తంలో విక్రయిస్తున్నారని పోలీసులు వెల్లడించారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో పత్తి విత్తనాల విక్రయాలు జరిగాయి. రైతులు కూడా పెద్ద మొత్తంలో కొనుగోలు చేశారు. అయితే కొనుగోలు చేసిన రైతులు తిరిగి ఇవ్వాలని, విత్తనాలను పొలంలో వేసుకోవద్దని పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

## మృగశిర కార్తెకు చేపలు తినడం అనవాయితీ..

- చేపల మార్కెట్లలో రెండు రోజులుగా సందడి
- వందల కొద్ది లారీల్లో చేపల దిగుమతి
- గత ఏడాదికి రెట్టింపైన చేపల అమ్మకాలు
- బొచ్చ, కొర్రమీనుతో పాటు.. అందునాటులో ఉన్న టంటం, పాంప్లెట్లు
- మృగశిర కార్తె సందర్భంగా పెరిగిన ధర రూ.120 నుంచి 200 వరకు రెట్టింపైన చేపల అమ్మకాలు



మృగశిర కార్తె తెలంగాణలో ఒక ప్రత్యేకతను కలిగిన్నది. ప్రతీ సంవత్సరం మృగశిర కార్తె సమయంలో తెలంగాణలో చేపలు తినడం ఆనవాయితీగా వస్తున్నది. సాధారణ రోజులతో పోల్చుకుంటే ఈ రోజు అత్యంత ఎక్కువ మొత్తంలో చాపల అమ్మకాలు.. కొనుగోళ్లు జరుగుతుంటాయి. చేపలు ఏంటో మంది వారి ఆహార అలవాట్లలో సర్వసాధారణంగా తినేదే అయినా.. మృగశిర కార్తె రోజు తప్పక తినాలనేది పెద్దల నుండి వస్తున్న సాంప్రదాయం. ఇక ఈ రోజు అందరికంటే ఎక్కువగా ముదిరాజులకు.. మత్స్యకారులకు అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. **మిగతా 2లో..**

## బీజేపోల్లు.. కాంగ్రెసోళ్లు అభివృద్ధి చేసిందేమీలేదు..

**వాళ్లకు ఓట్లడిగే హక్కు లేదు**

**రాష్ట్రానికి ఫారెనర్లు క్యూ కడుతున్నారంటే కారణం బిఆర్ఎస్**

**సంచలన వాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డి**

ఎస్జీడీ కార్నింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి సంచలన వాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారా కానీ.. బీజేపీ పార్టీ ద్వారా కానీ తెలంగాణకు జరిగిన ఒరిగిన అభివృద్ధి ఏమి లేదని.. వాళ్లకు తెలంగాణాలో కనీసం ఓట్లు కూడా అడిగే హక్కు కూడా లేదని ఒక్కానించి వాక్యాణించారు. అలాగే తెలంగాణలో అభివృద్ధి జరిగిందంటే అది బిఆర్ఎస్ (టిఆర్ఎస్) ద్వారానే అంటూ మాట్లాడారు.

**మిగతా 2లో..**



2లో




# సెక్షన్ 144 సీఆర్పీసి అంటే ఏమిటి..?

సెక్షన్ 144 ఎవరు.. ఎప్పుడు అమలు చేస్తారో తెలుసుకుందాం



2లో..

న్యాయవాది
ఎస్.ఆర్.ఆంజనేయులు

# కేటీఆర్ సభలో వాఖ్యలకు
# సీతక్క కౌంటర్

**కర్ణాటక ఫలితాలు తెలంగాణలో పునరావృతం అవడం ఖాయం**

**అధికారిక సమావేశంలో రాజకీయాలు మాట్లాడటం తగదు**

**కేటీఆర్ చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి**




**ములుగు, జూన్ 08 (తీన్మార్ న్యూస్):** ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డ కొద్ది మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా హరీష్ రావు సీతక్క అడుగుతనే మెడికల్ కాలేజీ ఇచ్చినం అని చెప్పిన మాటలు మార్చిపోయారా ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్న తనపైన ఆరోపణలు చేస్తారా.. బుధవారం కేటీఆర్ చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని సీతక్క ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ములుగు ప్రజలు తప్పు చేశారని మాట్లాడిన కేటీఆర్ ఈ ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తున్న నా పైన బిఆర్ఎస్ మంత్రులు కక్ష కట్టి నన్ను టార్గెట్ చేస్తున్నారన్నారు. బుధవారం జరిగిన కేటీఆర్ సభ రాజకీయ వేదికను తలపించేలా ఉందని అభిప్రాయపడ్డారు. అధికారిక సమావేశంలో రాజకీయాలు మాట్లాడటం కేటీఆర్ కు తగదని సూచించారు. బుధవారం జరిగిన అధికారిక సమావేశం ప్రభుత్వం అధికారుల ముందు కేటీఆర్ రాజకీయ సభను నడిపించారని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని 2018 నుండి పోరాటం చేస్తుంది నేనని గుర్తు చేశారు. ఉద్యమాలు మావి రాజభోగాలు మివా మల్లంపెల్లి రాజు పేట, లక్ష్మిదేవిపేట మండలాలు చెయ్యమనడం మా తప్పా.. గిరిజన యూనివర్సిటీ తరగతులు ప్రారంభించాలి అని అనడం నా తప్పా.. గోదావరి జలాలు ములుగు ప్రాంతానికి ఇచ్చిన తరువాతనే మిగితా ప్రాంతాలకు తీసుకోవాలి అనడం నా తప్పా ఏటూరునాగారం మండల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ చెయ్యమనడం నా తప్పా.. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అసెంబ్లీలో గాని.. బయట గాని నా గొంతును వినిపించడం తప్పా.. ములుగు జిల్లా కేంద్రములో నూతన బస్ స్టాండ్ నిర్మించాలని కొట్లడటం నా తప్పా.. నిరుపేదలకు డబుల్ బెడ్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యడం నా తప్పా.. పసర కేంద్రంగా నర్సింగ్ కాలేజీ కావాలి అని అనడం నా తప్పా..కొత్త గూడ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి అనడం నా తప్పా.. కేటీఆర్ మా ప్రాంత ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే నీచంగా మాట్లాడుతూ ములుగు ప్రాంత ప్రజలు తప్పు చేశారని కేటీఆర్ మాట్లాడటం బాధాకరం అని కేటీఆర్ ములుగు ప్రాంత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నా ఊపిరి ఉన్నంత వరకు ములుగు ప్రాంత ప్రజల కోసం పని చేస్తానని సీతక్క అన్నారు.



## రాగల 48 గంటల్లో వర్షాలు

**తెలంగాణలో నేడు రేపు ఉరుములతో కూడిన వర్షాలు | ప్రకటించిన వాతావరణ శాఖ**

**హైదరాబాద్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):** గురువారం వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. నిన్న ఉత్తర చత్తీస్‌ఘడ్ నుంచి తెలంగాణ మీదుగా ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక వరకు ఉన్న ద్రోణి గురువారం బలహీన పడింది. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా వాయువ్య, పశ్చిమ దిశల నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయి. నైరుతి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించాయి. రాగల 48 గంటల్లో కేరళ అంతటా తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని భాగాలకు ప్రవేశించే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో నేడు అక్కడక్కడ శనివారం కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. నేడు, రేపు తెలంగాణ రాష్ట్రంలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులుతో గాలి గంటకు 30 నుంచి 40 కి మీ వేగం కూడిన వర్షాలు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. ఎల్లుండి ఉరుములు మరియు మెరుపులుతో కూడిన వర్షములు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలో వడగాలులు అక్కడక్కడ వీచే అవకాశం ఉంది. ముఖ్యంగా ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట , కొత్తగూడెం, అదిలాబాద్, కొమరం భీం , మంచిర్యాల్, నిర్మల్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

## మృగశిర కార్తెకు చేపలు తినడం అనవాయితీ..

**చేపల మార్కెట్లలో రెండు రోజులుగా సందడి**

**వందల కొద్ది లారీల్లో చేపల దిగుమతి | గత ఏడాదికి రెట్టింపైన చేపల అమ్మకాలు**



**హైదరాబాద్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):** ఏటా మృగశిర కార్తె రావడంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చేపల మార్కెట్లన్నీ కక్కిరిసి పోతాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేపల మార్కెట్లలో రద్దీ నెలకొంది. మృగశిర కార్తె తొలి రోజులలో చేపల తినడం అనవాయితీగా నాన్ వెజ్ ప్రియులు భావిస్తుండటంతో హైదరాబాద్ ముషీరాబాద్‌లోని దయారా చేపల మార్కెట్‌లో రెండు రోజులుగా సందడి కొనసాగుతున్నది. మార్కెట్‌కు వందల కొద్ది లారీల్లో చేపలు వచ్చాయి. ?ఏపీలోని విజయవాడ, కృష్ణ, గుంటూరు, విశాఖపట్నంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వేల టన్నుల చేపలు హైదరాబాద్‌కు చేరుకున్నాయి. ఇక రవ్వ, బొచ్చ, కొర్రమీను, టంటం, పాంప్లెట్, బంగారు తీగ వంటి పలు రకాల చేపలు, రొయ్యలు, పీతలు దిగుమతి అయ్యాయి. దీంతో మార్కెట్లన్నీ వ్యాపారులు, జనాలతో కిటకిటలాడాయి. చేపల ధరలు కూడా గత ఎడాదికన్నా మరింత పెరిగాయి. హెూల్ సేల్ మార్కెట్ లో సాధారణంగా రవ్వ, బొచ్చ రూ.70 నుంచి 90కు కేజీ అమ్ముడవుతూ ఉంటారు. మృగశిర కార్తె సందర్భంగా వీటి ధర ఏకంగా రూ.120 నుంచి 200 వరకు పలుకుతున్నాయి. హైబ్రిడ్ కొర్రమీను కేజీ రూ.300 నుంచి 400కు చేరుకుంది. నాటు కొరమీను రూ.500 నుంచి 800 వరకు అమ్ముతున్నారు. రిటైల్ గా లైవ్ చేప కిలో రెండు వందలు కాగా, ఐస్ లో ఉంచిన ఫిష్ ను కిలో 150కి అమ్ముతున్నారు. కాగా ముషీరాబాద్ చేపల హెూల్ సేల్ మార్కెట్ నుంచి నగరంలోని పలు ప్రాంతాల చిన్నాచితక వ్యాపారులు పెద్ద ఎత్తున అన్ని రకాల చేపలు కొనుగోలు చేస్తున్నారు. వాటిని ఇతర ప్రాంతాలకు తరలించి డిమాండ్‌ను బట్టి ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. అలాగే తెలంగణాలో వివిధ గ్రామాలకు చెందిన మత్స్యకారులు చేపల చెరువుల నుంచి సేకరించిన వందలాది టన్నుల చేపలను విక్రయించడానికి తీసుకువస్తున్నారు. ముఖ్యంగా చేపల మార్కెట్ లోనూ, చేపల దుకాణాలలోనూ లైవ్ ఫిష్ లు కొనేందుకు అధిక సంఖ్యాకులు అసక్తి చూపుతున్నారు. ఈ ఏడాది చేపల అమ్మకాలు రెట్టింపయ్యాయని వ్యాపారులు అంటున్నారు.

## యాట కూర తిన్నాక తోటకూర తింటే ఎట్లుంటది : మంత్రి కేటీఆర్

**భూమి పూజ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ వాఖ్యలు**

**మహబూబ్ నగర్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):** మంత్రి మల్లారెడ్డి మాట్లాడిన తర్వాత నేను మాట్లాడితే యాటకూర తిన్నాక తోటకూర తిన్నట్లు ఉంటదని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. అడ్డాకుల మండలం వేముల- పొన్నకల్ గ్రామ శివారులో యస్‌జీడీ కార్నింగ్ టెక్నాలజీ కంపెనీ రెండవ యూనిట్‌కు మంత్రి కేటీఆర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ దేవరకద్రలో అప్పుడు 2014లో కేవలం 40 వేల ఎకరాల భూమికి సాగు నీరు అందేదని ఇపుడు ఎక్కడికక్కడ 30 చెక్ డామ్ లు కట్టడంతో లక్ష ఎకరాలకు సాగు నీరు అందుతోందన్నారు. కర్వెన పూర్తి అయితే మరో 60 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. ఎన్నికలు వస్తే బీజేపీ కాంగ్రెస్ వాళ్లు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు వస్తారని మోసపూరిత మాటలు చెబుతారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రైవేట్ కంపెనీలు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన జరుగుతుందన్నారు. ప్రైవేట్ కంపెనీల యాజమాన్యాలను మనం కంటికి రెప్పలా కాపాడాలన్నారు. జీవశాస్త్ర విజ్ఞాన పెట్టుబడుల హబ్‌గా తెలంగాణ విరాజిల్లుతుందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## సెక్షన్ 144 సీఆర్పీసి అంటే ఏమిటి..?

**సెక్షన్ 144 ఎవరు.. ఎప్పుడు అమలు చేస్తారో తెలిసుకుందాం**

**న్యాయవాది**
**ఎస్.ఆర్.ఆంజనేయులు**

సెక్షన్ 144 సీఆర్పిసి అనగానే ఆంక్షలని అర్థం చేసుకోవాలి. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు ముందు ఉపయోగించే అస్త్రమే సెక్షన్ 144. అల్లర్లు జరిగింపప్పుడు, గొడవలు జరిగినప్పుడు, పరీక్ష కేంద్రాల వద్ద, ఓటింగ్ కేంద్రాల వద్ద, అసెంబ్లీ/పార్లమెంట్ సమావేశాలు మరియు ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఇలా ఎక్కడ చూసిన 144 సెక్షన్ విధించారంట అని అనుకునే మాట వింటాం/ చూస్తుంటాం. అసలు 144 సెక్షన్ అంటే ఏమిటి..? ఎప్పుడు విధిస్తారు..? ఎందుకు విధిస్తారు..? ఎలాంటి పరిస్థితుల్లో అమలు చేస్తారు..? వంటి అంశాలను ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.

(తీన్మార్ న్యూస్ ఫాక్ట్స్ ఇన్ యాక్ట్స్): మన దేశంలో ఏ మాత్రం అల్లర్లు చెలరేగిన ప్రభుత్వం ముందు చేసే పని 144 సెక్షన్ ప్రకటించడం. సెక్షన్ 144 ఉంది అని అందరికి తెలుసు కాని అసలు అది అంటే ఏమిటీ.. ఆ సమయంలో మనం ఏమి చేయవచ్చు.. ఏమి చేయకూడదు.. అనేది మాత్రం తెలియదు.

### 144 సెక్షన్ అంటే ఏమిటి.. ?

సెక్షన్144 సీఆర్పిసి అనగానే ఆంక్షలు అర్థం చేసుకోవాలి. నేర విచారణ స్మృతి సెక్షన్ 144 ప్రకారము, ఏ ఒక్కరు ప్రాణానికి హాని కలిగించే మారణాయుధాలు కలిగి ఉండటం నేరం. ముగ్గురు లేదా అంతకన్న ఎక్కువమంది గుమికూడి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయడం కాని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం వంటివి చేయడం నేరం. ఈ నేరాలు గనుక రుజువు అయితే అట్టి వారికి గరిష్టముగా 2 సంవత్సరాలు కారగారము, జరిమానా విధిస్తారు. కొన్ని సంధర్భాలలో రెండు విధించవచ్చు

### సెక్షన్ 144 సీఆర్పీసి ఎప్పుడు ఉపయోగిస్తుంటారు..?

దేనినైనా వెంటనే ఆపాలని అనుకున్నప్పుడు, దేనికైనా సత్వర పరిష్కారం కలుగచేసే విధానం ఉన్నప్పుడు సెక్షన్ 144 విధిస్తారు. అంటే వెంటనే ఏ విషయంలో అయినా ఉత్తర్వులు జారీ చేయాలి. అనుకుంటే ఈ సెక్షన్ విధిస్తారు.ఈ ఉత్తర్వు వ్రాత పూర్వకంగా ఉండాలి. ఇందులో ప్రధానమైన విషయాలన్నీ వ్రాసి ఉండాలి.

### 144 సెక్షన్ ఉత్తర్వును ఎవరు జారీ చేయవచ్చు..?

డిస్ట్రిక్ మేజిస్ట్రేట్ (కలెక్టరు) గాని, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ( సబ్ కలెక్టర్ ) గాని లేదా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారం ఇచ్చిన ఏ ఇతర ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అంటే మండల రెవిన్యూ అధికారి ఉత్తర్వులు జారిచేయవచ్చు. తక్షణం ఎదో చర్య తీసుకోవాలని ఆయన అభిప్రాయపడాలి. ఫలానా పని నీవు చేయకూడదు అనిగాని, నీ స్వాధీనములో ఉన్న లేదా నీ అజమాయిషీలో ఉన్న ఆస్తి విషయంలో ఫలానా ఉత్తర్వు తీసుకో అని ఎవరినైనా వారు అదేశిచవచ్చు. చట్ట సమ్మతంగా పనిచేస్తున్న ఎవరికైనా హాని కలుగకుండా కోపం రాకుండా ఆటంకం కలిగించాకుండా నిరోధించ వచ్చు. అని సదరు అధికారి అనుకున్నపుడు లేదా ప్రాణాపాయం ఆరోగ్యానికి గాని భద్రతకు గాని ప్రమాదం జరగకుండా అపవచ్చు అని అనుకున్నపుడు లేదా శాంతిభద్రతల కు భంగం కలుగకుండా అపవచ్చు. ఏ దైనా దొమ్మి కొట్లాటను అపవచ్చు అని అనుకున్న పుడు అటువంటి ఉత్తర్వు జారీ చేయవచ్చు.అంటే ప్రజలంతా ఒక చోట గుమిగూడి ఎవరిమీదికైనా దాడి చేయడానికి వెల్తుంటే దానిని తక్షణం ఆపు చేయడానికి ఈ ఉత్తర్వు జారీ చేస్తారు. అత్యవసర పరిస్థితి అనుకున్నపుడు పరిస్థితులు ప్రమాదకరంగా పరిణమించేలా ఉన్నాయని అనుకున్నపుడై ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే ఈ ఉత్తర్వు జారీ చేయవచ్చు. అయితే ఈ ఉత్తర్వు 2 నెలల కంటే మించి అమాలలో ఉండకూడదు. కాని రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కొన్ని రోజులు ఈ ఉత్తర్వు అమలులో ఉండాలి. అని అభిప్రాయపడితే ఆరు నెలల వరకుదీనినిపొదగించవచ్చు. అని చట్టం చెబుతుంది. ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మనదేశంలో కరోనా వ్యాధి వ్యాపించకుండా సెక్షన్ 144 ఎక్కువ రోజులు విధించారు. సెక్షన్144 క్రింద రెవిన్యూ శాఖకు సంబంధించిన అధికారి మాత్రమే ఉత్తర్వు జారీ చేయాలి అని చట్టం చెబుతోంది. రెవిన్యూ శాఖకు సంబంధించిన అధికారి ఆ స్థలానికి వచ్చి,నిజంగానే ప్రమాదకరమైన పరిస్థితి ఉన్నదా లేదా అని పరిశీలించి, ప్రజలను చెదరగొట్టడం లేదా వారు ఊరేగింపు తియ్యకుండా ఆపడం అవసరమా కాదా అని ఆలోచించి, ఈ ప్రదేశం నుండి ప్రజలను పంపి వేయడం అవసరమా కాదా అని చూసి అటువంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన సంతృప్తి చెందితేనే 144వ సెక్షన్ కింద ఉత్తర్వు జారీ చేయాలని చట్టం చెబుతోంది. మైక్ ఉపయోగించాలి అనుకుంటే మాత్రం తప్పని సరిగా పోలీస్ పర్మిషన్ కావాలి. అదికూడా పట్టణాలలో మాత్రమే. పల్లెటూళ్లలో, గ్రామాలలో అదికూడా అవసరం లేదు.

"సభ పెట్టుకోవాలి అనుకున్నచోట లేదా ఊరేగింపు తీయలనుకున్న ప్రాంతంలో అదివరకే 144వ సెక్షన్ అమలులో ఉంటే తప్పనిసరిగా పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి. "ఎందుకంటే 144 సెక్షన్ అమలులో ఉంటే ముగ్గురి కంటే ఎక్కువ గుమి కూడరాదు. సభను చెడగొట్టాలని గాని, ఉరేగింపుని ఆపాలని గాని అనుకుంటే మాత్రం 144 సెక్షన్ విధించడానికి వీల్లేదు. పైన చెప్పిన మేజిస్ట్రేట్ వచ్చి పరిస్థితి అంచనా వేసి శాంతి భద్రతలకు భంగకరం అని అభిప్రాయపడినపుడు మాత్రమే సెక్షన్ 144ని విధించాలి. అంతేగాని తమ ఇష్టం వచ్చినప్పుడు ఇష్టం లేని వారి మీద ఉపయోగించ డానికి వీల్లేదు. ఆదేవిధంగా శాసన సభ సమావేశాలు అవుతుంటే దాని చుట్టూ144వ సెక్షన్ విధిస్తారు. అక్కడ ప్రజలు సమావేశం కాకూడదు, ఊరేగింపు తీయకూడదు. పోలీస్ పర్మిషన్ ఇచ్చే సమస్యే లేదు.

## బీజేపోల్లు.. కాంగ్రెసోళ్లు
# అభివృద్ధి చేసిందేమీలేదు..

**వాళ్లకు ఓట్లడిగే హక్కు లేదు**

**రాష్టానికి ఫారెనర్లు క్యూ కడుతున్నారంటే కారణం బిఆర్ఎస్**

**సంచలన వాఖ్యలు చేసిన మంత్రి మల్లారెడ్డి**

**తెలంగాణాలో అభివృద్ధి 9ఏండ్ల నుండే జరుగుతున్నది**

**పరిశ్రమల ఏర్పాట్లకు పెట్టుబడులు తీసుకొచ్చింది బిఆర్ఎస్**

**కార్పోరేట్ ఆఫీసులకు హైదరాబాద్ హెడ్ క్వార్టర్‌గా మార్చింది కేటీఆర్**

**రెండో ఎయిర్ పోర్టు పాలమూరులనే కట్టవలసి వస్తది**

**మంత్రి మల్లారెడ్డి మాటల్లో...**




**మహబూబ్‌నగర్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):** తొమ్మిదేళ్ల క్రితం వరకు పాలమూరులో నీళ్లు, కరెంటు, రోడ్లు లేవని మంత్రి మల్లారెడ్డి అన్నారు. గురువారం ఎస్జీడీ కార్నింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ భూమిపూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి కాంగ్రెస్ బీజేపీలు చేసిందేమీలేదని వారికి ఓట్లడిగే హక్కు లేదన్నారు. తెలంగాణ సస్యశ్యామలమైందని దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. మంత్రి కేటీఆర్ ఇతర దేశాలకు వెళ్లి పరిశ్రమల ఏర్పాట్లకు పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. అమెరికా తర్వాత కార్పోరేట్ ఆఫీసులకు హైదరాబాద్ హెడ్ క్వార్టర్‌గా మారిందన్నారు. కమాండ్ కంట్రోలర్ ఆఫీసు అమెరికా, ఇంగ్లాండ్ , సింగపూర్ తర్వాత హైదరాబాద్‌లో ఏర్పాటు అయ్యిందన్నారు. ఇక రాష్ట్రానికి ఫారెనర్లు క్యూ కడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ ఎయిర్ పోర్టులో జాగలేదని రెండో ఎయిర్ పోర్టు పాలమూరులనే కట్టవలసి వస్తదని మంత్రి మల్లారెడ్డి పేర్కొంది.



# యువత స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించి రాణించాలి




- బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూన్ 08(తీన్మార్ న్యూస్):**

యువత స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించి రాణించాలని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి అన్నారు. నార్కట్ పల్లి హైదరాబాద్ రోడ్డు బై పాస్,ఫ్లైఓవర్ దగ్గర నిర్వాహకులు జాని, చిరుమర్తి అంజి చాయ్ బకెట్ టీ షాప్ ని గురువారం ఆమె సందర్శించి కొబ్బరి కాయ కొట్టి టీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని సూచించారు. ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురుకి ఉపాధి చూపించిన వారు అవుతారని అన్నారు. ఎవ్వరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా, ఆశించకుండా తన కాళ్ళపై తాను నిలబడెందుకు స్వయం ఉపాధి రంగాలను ఏ%శీ%చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకుని ఆర్థిక పరిపుష్టి సాధించి ఆ రంగంలో రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కూమర్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, సునీత, ఆదిమల్ల గణేష్, వినయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిలువు దోపిడీ చేస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారీ కి వినతిపత్రం



**వలిగొండ, జూన్ 08(తీన్మార్ న్యూస్):**

వలిగొండ మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఐకెపి, సింగిల్ విండో కేంద్రాల్లో రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యంలో తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్స్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, లారీల కొరతను వెంటనే నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ కి గురువారం రోజున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ వలిగొండ మండలంలోని అనేక గ్రామాల్లో ఐకెపి,సింగిల్ విండో కేంద్రాల్లో రైతులనుండి మిల్లర్లు సేకరిస్తున్న ధాన్యాన్ని తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తూ రైతులకు తీవ్రమైన నష్టం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మండల పరిధిలోని సంగెం, వర్కట్ పల్లి గ్రామాల నుండి పోచంపల్లి మండలం పెద్దరావులపల్లి గ్రామంలో గల సోమేశ్వర పార్ బాయిల్డ్ రైస్ మిల్ రెండు గ్రామాల రైతులను తీవ్రంగా దోచుకుంటుందని అన్నారు. ధాన్యాన్ని ఆన్ లోడ్ చేసుకున్న వెంటనే తరుగు చూపించకుండా వారం రోజుల తర్వాత తరుగు కింద తగ్గించమని చెపుతున్నారని అన్నారు. ఒక్కో లారీకి సుమారు 15- నుండి 20 బస్తాల ధాన్యాన్ని తక్కువ చేసి బిల్లులు ఇస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పులిగిల్ల, సంగెం, గ్రామాల్లో ఇంకా ధాన్యం మిగిలి ఉందని వెంటనే లారీల కొరతను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దొడ్డి భిక్షపతి, కొమ్మిడి సత్తిరెడ్డి లు పాల్గొన్నారు.

## ఎం ఎలాగపెట్టారని మంచిర్యాలకు వస్తున్నారు

- మీ పార్టీ కార్యాలయాలు కాదు, ముందు మా పిల్లలకు బడులు, కాలేజీలు కట్టండి
- కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక జిల్లాకు ప్రత్యేకంగా చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలి
- ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నీరటి రామ్ ప్రసాద్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 08(తీన్మార్ న్యూస్):**



నూతన జిల్లా ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా జిల్లాకు చేసిన అభివృద్ధి ఎంటో చెప్పాకే జిల్లాలో అడుగు పెట్టాలని "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ప్రాంతమైన మంచిర్యాల ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉన్న కూడా ఇప్పటికి చాలా వరకు ప్రజలు త్రాగునీటికి అవస్థలు పడుతున్నారని అన్నారు. అంతే కాకుండా గోదావరిని తలపుకు పెట్టుకొని కూడా రైతులు సాగునీరు అందక పంటలు వాడి పోతుంటే అనేక బాధలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీ నియోజకవర్గం ని కొడుకు నియోజకవర్గం, ని మేనల్లుడు నియోజవర్గాలేమో వేల కోట్లతో అభివృద్ధి చేసుకుంటారు. మా జిల్లా మాత్రం మీకు కనిపించడం లేదా అని దుయ్యబట్టారు. జిల్లాలో విద్యావ్యవస్థ పరిస్థితి రాష్ట్రంలోని అన్ని ప్రాంతలకంటే అత్యంత దయనీయంగా ఉందని అన్ని జిల్లాలో మెడికల్ కాలేజీలు భవనాలు పూర్తయి ప్రారంభోత్సవం చేస్తే మా జిల్లాలో మాత్రం అరకొరగా వసతులతో మార్కెట్ యార్డ్ లో నడుపుకొనాల్సి వస్తుందని దానికి కారణం మీ అసమర్ధత కధ అని ప్రశ్నించారు. ఒక్క పక్క మతాశిశు హాస్పిటల్ అని మీ నాయకుల స్వలాభం కోసం ఎక్కడో కట్టి దానిని నీటి పాలు చేశారు. మరో పక్క మెడికల్ కాలేజి మార్కెట్ యార్డులో నడిపిస్తూ జిల్లా ప్రజలకు తీరని అన్యాయం కేసీఆర్ చేశాడని అన్నారు. అధిక వర్షాలతో గోదావరి ఉగ్రరూపం దాల్సి ఎంతో మంది ప్రజలు జీవితాలను ఇండ్లను కోల్పోయి, రైతులు పంట నష్టపోతే కనీసం మా జిల్లా దిక్కు చూడని మీరు ఈరోజు ఎన్నికలు వస్తున్నాయని, "బుడరఖాన్" వేషం వేసుకొని మరోసారి మమ్ములను మోసం చేయడానికి వస్తున్నారా అని అన్నారు. ఈ సమావేశంలో పుకాడి మాటలు కాకుండా మా జిల్లాకు కావాల్సిన జే ఎన్ టి యూ ఇంజినీరింగ్ కాలేజి, మరియు మాకు రావాల్సిన నిధులు, మీరు ఇంతకముందు ఇచ్చిన హామీలు, జర్నలిస్టుల ఇండ్లు మరియు లక్షెటిపేట మరియు దండపల్లి మండలాల్లో శిథిలావస్థలో ఉన్న జూనియర్ కాలేజీలకు పక్క భవనాలు, వసతిగృహాల ఏర్పాటు, రైతులకు నష్టపరిహారం లాంటి సమస్యల మీద స్పష్టమైన హామీ ఇవ్వాలని, ముందు మీ పార్టీ కార్యాలయం కాదు, మా పిల్లలకు బడులు కాలేజీలు కట్టండని ఈ సంధర్భంగా మిమ్ములను వేడుకుంటున్నామని అన్నారు.

## జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుని పుట్టినరోజు వేడుకలు




- కాంగ్రెస్ పార్టీకి సైనికుల్లాగా పని చేయాలి
- టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జూన్ 08(తీన్మార్ న్యూస్):**



కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలు సైనికులాగా పనిచేయాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 11 వ వార్డు రాయిని గూడెంకి చెందిన కాంగ్రెస్ నాయకులు యలగబోయిన మధు జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా వచ్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడద్దని నమ్మిన సిద్ధాంతం కోసం పాటుపడాలన్నారు. యువత రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, చకిలం రాజేశ్వరరావు, లింగస్వామి, కరుణాకర్ రెడ్డి, నరేందర్ నాయుడు, ఎడ్ల వెంకన్న, ఎల్గూరి వీరయ్య గౌడ్, సింగం నరేష్, పల్లపు భాస్కర్, ముత్తి రాజు, సురేష్, శేఖర్, ఉపేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సాయం అందించిన వట్టిపల్లి శ్రీనివాస గౌడ్




**రాజాపేట, జూన్ 08(తీన్మార్ న్యూస్):**

రాజపేట మండలం, నమిలె గ్రామానికి చెందిన కల్లూరి సూరమ్మ మరణించగా గురువారం కుటుంబాన్ని పరామర్శించి, అదే గ్రామానికి చెందిన బోనగిరి మైసయ్య మృతి చెందగా కుటుంబాన్ని పరామర్శించి రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అందించారు. కుంభాలను పరామర్శించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నగరంలో ముసుగు దొంగల హల్ చల్

**నిజామాబాద్ :**

నిజామాబాద్ నగరంలో ముసుగు దొంగలు హల్ చల్ చేసారు. అర్ధరాత్రి ముసుగులు ధరించి షో రూమ్ లోకి ప్రవేశించారు. లక్ష రూపాయల నగదు అపహరించారు. సెక్యూరిటీ గార్డు ఉండగానే దుండగులు వెనక నుంచి చొరబడ్డారు. మహారాష్ట్ర కు చెందిన ముఠా గా పోలీసులు అనుమానిస్తున్నారు. సిసి పుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నడిరోడ్డుపై కాలిపోయిన కారు

**చిత్తూరు:**

చెన్నై నుండి తిరుపతికి వస్తున్న కారు నగిరి లో ప్రమాదానికి గురైంది. నగిరి దగ్గర వస్తున్న కారులో కాలిన వాసన రావడం గమనించిన ప్రయాణికులు అప్రమత్తమై ఒక్కసారిగా కారుని ఆపి కారులో నుంచి దిగేశారు. ఒక్కసారిగా చెలరేగిన మంటలు ఫైర్ సిబ్బందికి తెలియజేయగా ఫైర్ వచ్చేసరికి కారు పూర్తిగా కాలిపోయింది.

## నాయబ్ తహసీల్దార్ లాయక్ అలీ జన్మదిన వేడుకలు



**భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 08(తీన్మార్ న్యూస్):**

హ్యూమినిటీ చారిటబుల్ ట్రస్ట్ భువనగిరి గౌరవ అధ్యక్షులు, నాయబ్ తహసిల్దార్ మొహమ్మద్ లాయక్ అలీ జన్మదిన సందర్భంగాకి స్థానిక దీప్తి హెూటల్ లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ కేక్ కట్ చేసి, శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, సభ్యులు మహమ్మద్ అక్బర్, హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఖలీల్ వైస్ చైర్మన్ సాయి ట్రస్ట్ సభ్యులు జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేసిన ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్



**రాజపేట, జూన్ 08(తీన్మార్ న్యూస్):**

మండలంలోని రఘునాథపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ( బైండ్ల )దుబ్బాసి కమలమ్మ మనవరాలు బైండ్ల వెంకటేష్ కూతురు వివాహానికి గురువారం రోజున స్థానిక ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ రూ.5000/- ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో కటకం గణేష్ నేత, బల్ల మురళి నేత, బల్ల శేషాద్రి నేత, కటకం శివ నేత, గోలి కిరణ్ నేత, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులు బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## వివేకానంద వృద్ధాశ్రమం సేవలు అభినందనీయం

- మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ



**సూర్యాపేట టౌన్, జూన్ 08(తీన్మార్ న్యూస్):**

వివేకానంద వ్రద్దాశ్రమం నందు వయో వృద్ధులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ద వహిస్తున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. గురువారం నాడు దురాజ్ పల్లి లోని వివేకానంద వ్రద్దాశ్రమం నందు ఎసి సూట్ రూం బిల్డింగ్ ల నిర్మాణం కొరకు జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పాల్గొని మాట్లాడుతూ వ్రద్దాశ్రమం నందు ఇంటిని తలపించే వాతావరణం, వయో వృద్ధులకు మానసిక ధైర్యం అందిస్తున్న ఆశ్రమం ట్రస్ట్ చైర్మన్ సవరాల సత్యనారాయణ కు, ట్రస్ట్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద వ్రద్దాశ్రమం ట్రస్ట్ చైర్మన్ సవరాల సత్యనారాయణ, కిరాణ ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, జిల్లా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి శంకర్, బిఆర్ ఎస్ పార్టి జిల్లా నాయకులు గండూరి క్రపాకర్, జాటోతు మకట్ లాల్, మీలా వంశి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, ఆశ్రమం ట్రస్ట్ సెక్రటరీ తల్లాడ క్రష్ణమూర్తి, ట్రెజరర్ బండి శ్రీనివాస్, కోటగిరి రాధాకృష్ణ, పోలా రాధాకృష్ణ, ఇరుగు కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల కోసం పోయిన గొల్ల కురుమల బాధలు వర్ణనాతీతం


- బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, జూన్ 08(తీన్మార్ న్యూస్):**

అనంతపురం లో గొర్రెల కోసం పోయిన గొల్ల కురుమలకు జరుగుతున్న ఇబ్బందుల పై తీవ్రంగా మండిపడ్డ టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీర్ల ఐలయ్య ఈ సందర్భంగా ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు సీఎం కేసీఆర్ ప్రభుత్వం గోల్ల కురుమలను మరోకసారి మోసం చేశారాని తెలిపారు. గొల్ల కురుమల గొర్రెల పేరు మీద డీడీలు కట్టి మూడు సంవత్సరాలు దాటి రెండో విడత గొర్రెలు పంపిణీ వరకు వచ్చిందని, ఇప్పటి వరకు నగదు బదిలీ కాలేదు, గొర్రెలు ఇవ్వలేదని అన్నారు. ఆలేరు కి సంబంధించిన గొల్ల కురుమలు అనంతపురం జిల్లా యాడి అనే గ్రామానికి వెళ్లి మూడు రోజులు అవుతున్న అక్కడ ఏలాంటి సౌకర్యం లేక రోడ్డు న ఉంటున్నారని తెలిపారు. అక్కడ గొర్రెలు దొరకటం లేదని దొరికిన గొర్లు బాగోలేవని అక్కడికి వెళ్లినవారు వాపోతున్నారని, అక్కడ ఏ రకమైన వసతులు లేక గొర్లను స్వీకరించలేకపోతున్నారని తెలిపారు. వెళ్లిన వారు నానా బాధలు పడుతున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు. వారి బాధలు అన్నీ కూడా వీడియో రూపంలో తనకు పంపించడం జరిగిందని బీర్ల ఐలయ్య అన్నారు. సూర్యపేట నుండి కూడా అక్కడికి వెళ్లిన వారిలో ఓ సర్పంచ్ ఫోన్ చేసి అన్నా మాకు ఈ గొర్లు వద్దు మేము ఇంటికి వెళ్లి పోతామని చెప్పారు. ఇది వినగానే చాలా బాధేసిందని అన్నారు. గొర్ల కురుమలకు యాదవులకు మునుగోడులో ఇచ్చిన హామీ ప్రకారం నగదు బదిలీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. గొర్రెల కోసం వెళ్లిన వారు రోడ్ల పాలై ఇబ్బందులు పడుతున్న వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అక్కడికి వెళ్లిన వారికి వసతులు కల్పించాలని బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు.

## యాదాద్రి గౌరవ సలహా దారులుగా ఆనంద్ సాయి



**యాదగిరిగుట్ట, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

యాదాద్రి గౌరవ సలహా రులుగా ఆర్ట్ డైరెక్టర్ ఆనంద సాయిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. యాదాద్రి ఆలయంతో పాటు వైటిడిఏ గౌరవ సలహాదారుగా ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయిని నియమించి గౌరవించారు. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణంలో ఆర్కిటెక్ గా పనిచేసిన ఆనంద సాయిని ప్రభుత్వం నియమించగా ఐటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం చేసేందుకు ఆయనను నియమించినట్లు తెలిసింది. ఆనంద్ సాయి ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా కూడా పనిచేశారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

- సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సాయం



**వెంకటాపూర్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

మృతుడి కుటుంబానికి సాయం అందించి ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ సహృదయాన్ని చాటుకున్నారు. వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన బుర్ర ఆదినారాయణ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా గురువారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివార్పించారు. అతడి మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

# గ్రామ గ్రామాన చెరువుల పండుగలు









- కట్టమైసమ్మకు పూజలు
- సామూహిక భోజనాలు

**రాజాపేట, జూన్ 08(తీన్మార్ న్యూస్):**

రాజపేట మండలంలో అన్ని గ్రామాలలో గురువారం చెరువుల పండుగ ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహి0చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, మహిళలు, గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు ప్రజలు, నాయకులు, ప్రతినిధులు అధికంగా పాల్గొన్నారు. మహిళలు బోనాలు సమర్పించుకున్నారు. బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మ ఆటలు ఆడి చెరువులో నిమజ్జనం చేశారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి సామూహిక భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పొదిల రవికుమార్, ఆర్ఐ.సలీం తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా





**వెంకటాపూర్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో చెరువులు నిండు కుండలా పురుడు పోసుకుంటున్నాయని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం వెంకటాపూర్ మండలం కేశవాపూర్ గ్రామంలో జరిగిన చెరువుల పండుగ కార్యక్రమంలో సర్పంచ్ కోయ్యల జయలక్ష్మితో కలిసి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా ప్రారంభించారు. చెరువుపై ఏర్పాటు చేసిన భోజనాన్ని ప్రజలకు తస్లీమా వడ్డించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ రాష్ట్రంలో చెరువులు జలకళతో ఉంటూ పంటలు సమృద్ధిగా పండుతున్నాయని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోయ్యల జయలక్ష్మి – భద్రయ్య, కార్యదర్శి హైమద్ పాషా,పోలీసు సిబ్బంది,గ్రామస్థులు ఉన్నారు.

## మిషన్ కాకతీయ ద్వారా చెరువులకు పూర్వ వైభవం

- డిసిసిబి డైరెక్టర్ అధ్యక్షులు మాడుగుల రమేష్

**వెంకటాపూర్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

వెంకటాపూర్, జూన్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకొని గురువారం మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో ఊరూరా చెరువుల పండుగ దినోత్సవ బతుకమ్మలు బోనాల దప్పు చప్పులతో గ్రామం మహిళలతో ర్యాలీగా గ్రామ పడాల మల్లయ్య చెరువు కట్టపై జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ నర్సాపూర్ సొసైటీ చైర్మన్ మాడుగుల రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వాతావరణం భౌగోళిక పరిస్థితులు నీటి వనరుల లభ్యత సామాజిక స్థితిగతులను బట్టి కొన్ని దశాబ్దల క్రితం కాకతీయ రాజులు స్థానిక పరిస్థితులను గుర్తించి ఆనాడే గొలుసు కట్టు చెరువులు నిర్మాణం ద్వారా గ్రామాలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడమే కాక సమగ్ర అభివృద్ధిగా తీర్చిదిద్దడమే ఒక కేంద్రంగా గ్రామాలను తయారు చేశారని డిసిసిబి డైరెక్టర్ రమేష్ అన్నారు. రాజుల కాలంలోనే తెలంగాణ చెరువులను నిర్మించి కాలువలు ఏర్పాటు చేయడం ద్వారా సాగునీటి తాగునీటి సమస్యలను స్వాసితంగా పరిష్కరించారని అయితే వాటిని ఉమ్మడి పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేసి నిర్వీర్యం చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆనాటి చెరువులను తిరిగి పునరుద్ధరించడం ద్వారా పూర్వ వైభవం తెచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా చెరువుల పండుగ జరుపుకుంటున్నారని అన్నారు. 70 ఏళ్లు దేశాన్ని రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ బిజెపి నిజాయితీగా పరిపాలన చేసి ఉంటే ఇవ్వాలా ఇటువంటి దుస్థితి వచ్చేది కాదని సీఎం కేసీఆర్ ఇంత కష్టపడాల్సిన పరిస్థితి వచ్చేది కాదని అన్నారు కానీ అదే కాంగ్రెస్ బిజెపి తెలంగాణలో అభివృద్ధిని అడ్డుకుంటూ లేనిపోని హామీలు ఇస్తూ ప్రజలను మోసం మోసం చేయడానికి మళ్లీ వస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందల లక్ష్మి స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి కార్యదర్శి పరం సింగ్ వార్డ్ కాసర్ల సాంబయ్య గాజుల నరసయ్య ఇజ్జగిరి పద్మ ఐలుమల్లు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సూత్రపు కర్ణాకర్ రైతులు రామచందర్ సబ్బని బోడ రాములు లావుడియా సమ్మయ్య ధరం సూట్ మోతిలాల్ మేకల ప్రకాశం గాజుల రాజనర్సయ్య మూడేళ్ల ఓదెలు గ్రామ రైతులు మహిళలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## కల్లాలలోని ధాన్యాన్ని సకాలంలో తరలించాలి

- సివిల్ సప్లై అధికారులు ఏం చేస్తున్నారు
- ధాన్యం తరుగు విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- మిల్లర్లపై వస్తున్న అభియోగాలపై దృష్టి పెట్టండి
- జిల్లా సివిల్ సప్లై అధికారికి ఆదేశించిన జడ్పీ చైర్మన్



**ములుగు, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

రైతుల కల్లాలలోని బస్తాలలో నింపి ఉన్న ధాన్యాన్ని స్థకాలంలో సివిల్ సప్లై గోడౌన్లకు తరలించాలని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ జిల్లా సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డిని ఫోన్లో ఆదేశించారు. ఎటునాగారం మండల పర్యటనలో ఉన్న ఆయనకు స్థానిక రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో పడుతున్న ఇబ్బందుల గురించి వివరించారు. వెంటనే స్పందించిన ఆయన జిల్లా సివిల్ సప్లై అధికారికి ఫోన్ చేసి మాట్లాడుతూ అసలు సివిల్ సప్లై అధికారులు ఏం చేస్తున్నారని, అకాల వర్షాలు సంభవిస్తే కళ్ళలలో ఉన్న ధాన్యం పరిస్థితి ఏంటని, ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్ల పై వస్తున్న అభియోగాల విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని ధాన్యం కొనుగోలు విషయంలో రైస్ మిల్లర్లు చేతివాటం ప్రదర్శిస్తే ఉపేక్షించారాదని తరువు పేరుతో రైతులకు ఇబ్బందులు కలవకుండా చూడాలని రామన్నగూడెం ఎటునాగారం రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ధాన్యం తరుగు విషయంలో రైతులు తమకు కంప్లైంట్ చేస్తే వెంటనే తమ శాఖలకు సంబంధించిన టి.ఎల్ లను అక్కడకు పంపించి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని రోజులలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత తమదని జిల్లా సివిల్ సప్లై అధికారి అరవింద్ రెడ్డి జడ్పీ చైర్మన్ కి తెలిపారు.

## జిల్లా ఆస్పత్రి క్రిటికల్ కేర్ యూనిట్ కు 30కోట్ల విడుదల

- జిల్లా పై సీఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి
- మీడియా సమావేశంలో జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్

**ములుగు, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజా సంక్షేమం వైపే అని ములుగు జిల్లా పై ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రత్యేక శ్రద్ధ ఉందని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నియోజక వర్గ ఇంచార్జి, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు. గురువారం ఆయన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి, టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పర్యటనను గురించి జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో పాత్రికేయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన కేటీఆర్ కి ములుగు జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా 135 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, స్వయం సహాయక సంఘాలకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమంల కొరకు డిఆర్డిఏ ద్వారా బ్యాంకు లింకేజీ కింద 110 కోట్ల రూపాయల విడుదల, పరిశ్రమల స్థాపనకు ట్రైబల్ సంఘాలకు 110 కోట్లు అందించడం, ఆదివాసీ గిరిజన రైతులకు 17వేల ఏకరాల పోడు బూములకు పట్టాల హామీ యివ్వడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి 30 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ యూనిట్ కు నిధులు విడుదల చేసినందుకు, ముఖ్యమంత్రి కెసిఆర్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకి, ములుగు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు, తెలంగాణ రాష్ట్ర గిరిజనాభివృద్ధి , స్త్రీ మరియ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ములుగు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ములుగు జిల్లా పై ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమకు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. ములుగు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ చొరవతో రానున్న రోజులలో అధిక నిధులు కేటాయించి మరెంతగానో ములుగు జిల్లాను ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథంలో నడిపిస్తారని తాను ఆశభావం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**మక్తల్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

మక్తల్ పట్టణంలోని అద్దె భవనంలో నివసిస్తున్న వడ్డే రాజ్ కుమార్ (27) అనే యువకుడు గురువారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై పర్వతాలు తెలిపారు. వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన వడ్డే రాజ్ కుమార్ గత కొంతకాలంగా భారీ సందెతో కలిసి మక్తల్ పట్టణంలోనే అద్దె భవనంలో నివసిస్తున్నారు. ఉపాధి కొరకు బజాజ్ ఫైనాన్స్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల ఏరువాక పున్నమి నేపథ్యంలో దంపతులు ఇద్దరు స్వగ్రామమైన తుమ్మలచెరువుకు వెళ్లగా, ఈనెల ఐదవ తేదీన రాజ్ కుమార్ ఒక్కడే మక్తల్ పట్టణానికి వచ్చాడు. బుదవారం మధ్యాహ్నం నుంచి, భార్యకు ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదని అనుమానంతో పక్కవారికి సమాచారం ఇచ్చారు. పక్క ఇంటి వారు గురువారం తెరిచి చూడగా రాజ్ కుమార్ ఉరివేసుకొని చనిపోయినట్లు గుర్తించారు. ఈ విషయమై రాజ్ కుమార్ భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# వినియోగదారుల మన్ననలను పొందాలి





- **రిలయన్స్ జియో బిపి నిత్య ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభం**
- **విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట టౌన్, జూన్ 08(తీన్మార్ న్యూస్):**

పెట్రోల్ బంక్ యజమానులు వినియోగదారుల మన్ననలను పొందాలని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. తిమ్మాపురం గ్రామ శివారులో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన రిలయన్స్ జియో బిపి నిత్య ఫిల్లింగ్ స్టేషన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ వినియోగదారుల నుంచి సమస్యలు రాకుండా పెట్రోలు, డీజిల్, విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ బంక్ ను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె లక్ష్మీనర్సు, వైఎస్ ఎంపిపి మారిపెద్ది భవాని శ్రీనివాస్ గౌడ్, సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమ నరసయ్య, నిత్య ఫీలింగ్ స్టేషన్ నిర్వాహకులు బెల్లి కిరణ్ కుమార్, గాదరబోయిన నరేష్ కుమార్, బెల్లి భాస్కర్, కోనె సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఈ నెల 12న మెగా జాబ్ మేళా



**హనుమకొండ, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

వరంగల్ నగరంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందించాలనే ఆలోచనతో మాజీ మంత్రి తెలంగాణ దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్, గ్రేటర్ వరంగల్ 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ కృషితో హనుమకొండ నయింనగర్లోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఈ నెల 12న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ బాధ్యులు తెలిపారు. హైదరాబాద్ నుండి దాదాపు 75 కంపెనీల వరకు పలు రంగాల కంపెనీలు హాజరువుతుండగా, వరంగల్ నుండి 40 కంపెనీలు హాజరువుతున్నాయని వారు తెలిపారు. హైదరాబాద్, వరంగల్ నగరాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కాబట్టి చదువు పూర్తయిన యువత మరియు ఉద్యోగం కోసం వెతుకుతున్న నిరుద్యోగ యువత దాస్యం ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ కల్పిస్తున్న మంచి అవకాశాన్ని సద్వినియోగించుకోవలని ఫౌండేషన్ బాధ్యులు కోరడం జరిగింది. రాబోయే రోజుల్లో పలు ముఖ్యమైన కంపెనిలతో మాట్లాడి వరంగల్ నగర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ దాస్యం అభినవ్ భాస్కర్ మన తీన్మార్ పత్రిక ద్వారా ప్రకటించడం జరిగింది. ప్రస్తుతం నిర్వహించబోయే మెగా జాబ్ ఫెయిర్ ద్వారా అత్యధిక సంఖ్యలో అవసరమైన నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అభినవ్ భాస్కర్ అన్నారు.

## ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ వేడుకలను ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్పర్సన్



**ములుగు, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో మత్సశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ వేడుకలకు జిల్లా మత్సశాఖ ఆహ్వాన మేరకు ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్పర్సన్ నాగజ్యోతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగ మత్సశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుడ్ స్టాల్స్ ని జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించి వారు తయారుచేసిన ఫిష్ ఫుడ్ రకాలను తిలకించి వాటిని రుచిచూసి వారిని అభినందించడం జరిగింది. అనంతరం మూడు రోజులపాటు జరిగే ఈ వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.

## గుండెపోటుతో సర్పంచ్ మృతి



**కూసుమంచి, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండలం రాజుపేట బజార్ బీఆర్ఎస్ సర్పంచ్ మండవ వెంకటేశ్వర్లు (48) గుండెపోటుతో గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సర్పంచ్ వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. సర్పంచ్ మృతి పార్టీకి, వ్యక్తిగతంగా తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సర్పంచ్ మండవ వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అంతిమ యాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపిటిసి మోదుగు వీరభద్రం, తిరుమలాయపాలెం ఎంపీపీ మంగీలాల్, మాజీ మండల అధ్యక్షుడు చాట్ల పరశురామ్, సోషల్ మీడియా అధ్యక్షడు వడిత్య బాలకృష్ణ, యూత్ అధ్యక్షుడు తంగేళ్ళ బుచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి శంఖుస్థాపన

**కూసుమంచి, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి గుడి శంఖుస్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో శంఖుస్థాపన పూజలో పాల్గొన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గుడి నిర్మాణానికి 40 లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇంటూరి బేబీ, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచ్ చెన్న మోహన్ , ఎంపిటిసి మాదాసు ఉపేందర్ రావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షడు కొక్కిరేణి సీతారాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ముందస్తు వరి సాగుపై రైతులకు అవగాహన




**కూసుమంచి, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

కూసుమంచి మండలంలోని కిష్టాపురం, లాల్ సింగ్ తండా గ్రామాల్లో రైతులకు ముందస్తు వరి సాగు ట్రైకోడెర్మా విరిడి ప్రదర్శనను వ్యవసాయ అధికారిని ఏవో రామడుగు వాణి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు దీర్ఘకాలిక రకాలను జూన్ 10 లోగా, మధ్య కాలిక రకాలను జూన్ 15లోగా, స్వల్పకలిక రకాలను జూన్ 25 లోగా నారు పోసుకోవాలని ఈ విధంగా చేయడం వల్ల అక్టోబర్ మూడో వారం నుండి నవంబర్ మొదటి వారంలోగా వరి కోతలను పూర్తి చేసుకోవచ్చుని తద్వారా యాసంగి పంటను కూడా ముందుకు తీసుకురావచ్చుని, ఏప్రిల్ 15 తర్వాత వచ్చేటువంటి అకాల వర్షాల నుండి పంటను కాపాడుకోవచ్చని సూచించారు. అనంతరం ట్రైకోడెర్మా విరిడి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. 90 కేజీల పశువుల పెంటలో రెండు కేజీల ట్రైకోడెర్మా విరిడి, ఐదు కేజీల వేప పిండి కలిపి మాగ బెట్టి ఆఖరి దుక్కిలో చల్లడం వల్ల వేరు కుళ్ళు వంటి తెగుళ్లను అరికట్టవచ్చని సూచించారు. అనంతరం పోచారం గ్రామంలో వర్షాదారిత ప్రాంతంపై గ్రామ రైతులతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ ఎంపిటిసి మంగ్యా నాయక్ ఏఈవోలు రవితేజ, ప్రియాంక, సాయిరాం రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మక్తల్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

సీయుపిఎస్ పాఠశాలలో 1996 – 97 సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసుకున్న ఏడవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకొని వారి ఉపాధ్యాయులు భీమా చారి, అరుణ టీచర్, గురురాజారావు సార్ లను సన్మానించు కొని.వారి బోధనలో నేర్పటువంటి విద్యాబుద్ధులను స్మరించుకొని భవిష్యత్తులో పాఠశాల యొక్క బాగోగులకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మల్లేష్, ఆనంద్, నాగరాజు, నరసింహులు, హర్ష వర్ధన్ రెడ్డి, శివశంకర్, కురుమూర్తి, వెంకటేష్, వాబయ్య నీలి నాగరాజు, అశోక్, సిద్రములు, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు చేయాలి

- **వానలు పడితే రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుంది**
- **జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే సీతక్క**

**ములుగు, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ కలెక్టర్ కృష్ణ ఆదిత్యని గురువారం కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలోని రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకొలేక ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు చేయాలని రైతుల దగ్గర తాలు తేమ తరుగు పేరుతో క్వింటాకు 5 నుండి 10 కేజీలు కట్ చేస్తున్నారు రైతుల వరి ధాన్యం కంటాలు జరిగి 10 నుండి 20 రోజులు కావస్తున్నా లారీల కొరుత ఉందని లారీల కాంట్రాక్టర్ మోకం చాటేస్తున్నారు యుద్ధ ప్రాతిపదికన రైతుల దగ్గర ఉన్న వరి ధాన్యం కొనుగోలు చేయాలని లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా సర్పంచ్ గండి కల్పన కుమార్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు తదితరులు ఉన్నారు.

## ఈనెల 11న జనగామలో కవి సమ్మేళనం

**జనగామ, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జనగామ జిల్లాలో ఈనెల 11న తెలంగాణ సాహిత్య దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం ఎర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు కలక్టరేట్ ప్రక్కన ఎన్ఎంఆర్ గార్డెన్స్ లో తెలంగాణ అస్తిత్వం –సాధించిన ప్రగతి అనే అంశంపై కవి సమ్మేళనం ఉంటుందని తెలిపారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతి అనే అంశంపైన మాత్రమే కవితలు రాయాలని కవులను కొరారు. రచయిత రాసే కవిత 12 లైన్లు మించకుండా ఉండేలా రాయాలని, రాసిన కవిత ప్రతిని ముందస్తుగా ఈనెల 10వ తేది శనివారం సాయంత్రం 3 గంటలలోపు జనగామ జిల్లా కలక్టరేట్ లో గల డిపిఆర్వో, కార్యాలయం అందజేయాలని కోరారు. ఉర్దూ కవులకు, కవితలకు కూడా అవకాశం ఉందని తెలిపారు. కవి సమ్మేళనంలో చదివిన కవితలు అన్ని కలిపి ఒక సంకలనంగా వేస్తారని తెలిపారు. ఆసక్తి కలిగిన జనగామ జిల్లా పరిధిలోనీ కవులు కవి సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన హాస్పిటల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సీతక్క

**ఏటూరునాగారం, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

ఏటూరునాగారంలోని వై జంక్షన్ వద్ద నూతన న్యూ అపోలో హాస్పిటల్ ను ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్ బాబు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లిపల్లి శివయ్య, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సార్, ఏటూరునాగారం సొసైటీ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ, సీనియర్ నాయకులు బండ జగన్మోహన్ రెడ్డి,అయ్యోరి యణయ్య, తుడి భగవాన్ రెడ్డి,మంగపేట మండల మీడియా ఇంచార్జ్ కర్రీ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంచెంచేరువు పల్లి గ్రామంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

**వెంకటాపూర్, జూన్ 08 (తీన్మార్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించే సాగునీరు మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ అధ్వర్యంలో జరిగే ఊరూరా చెరువు పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు. ఇట్టి ర్యాలీ స్థానిక గ్రామ సర్పంచ్, గ్రామం కార్యదర్శి మరియు మహిళ సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వంటావార్పు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ఉపసర్పంచ్ గ్రామ వార్డు సభ్యులు గ్రామ వివిధ పార్టీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు గ్రామ యూత్ అధ్యక్షులు ఉప అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.





# ఖమ్మానికి జాతీయ పార్టీల నేతలు

ఖమ్మం, జూన్ 8 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరవుతున్న కొద్దీ రాజకీయం వేడెక్కడమే కాదు వ్యూహాత్మకమూ అవుతోంది. త్రిముఖ పోరు ఖాయమన్న అభిప్రాయం మొన్నటి వరకు వున్నా ఇపుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ముఖాముఖి పోరు వుండబోతుందా అన్నంతగా పరిస్థితి మారిపోయింది. కర్నాటక ఫలితాలతో ఆవహించిన నిరాశ, నిస్పృహలతో కమల నాథులు గత మూడు వారాలుగా స్తబ్ధుగా మారిపోయారు. బీజేపీ యాక్టివిటీస్ కూడా బాగా తగ్గాయి. దాదాపు ప్రతి రోజు మీడియా ముందుకొచ్చే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్.. ఇపుడు ఆఫ్ ది రికార్డు మాటలకు పరిమితమయ్యారు. అయితే, ఈ స్తబ్ధు పరిస్థితిని ఛేదించేందుకు తాజాగా చర్యలు ప్రారంభమయ్యాయి. పార్టీ శ్రేణుల్లో మళ్ళీ ఉత్సాహాన్ని నింపేందుకు అగ్రనాయకత్వం తెలంగాణకు తరలి రానున్నట్లు తాజాగా తెలుస్తోంది. జూన్ 15 నుంచి 30 మధ్య పదిహేను రోజుల వ్యవధిలో బీజేపీ అగ్ర నేతలు నరేంద్ర మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా తెలంగాణలో పర్యటించబోతున్నారు. వీరి పర్యటన తెలంగాణలో బీజేపీని తిరిగి బరిలోకి తెచ్చే అవకాశాలున్నాయి. అయితే ప్రస్తుతానికి మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలదే దూకుడు అనిపించేలా పరిస్థితి కనిపిస్తోంది. టీపీసీసీ అధ్యక్షుడ రేవంత్ రెడ్డి .. అగ్ర నేత రాహుల్ గాంధీతో కలిసి అమెరికా పర్యటనలో వున్నారు.

అయితేనేం ఇక్కడ తెరమీద సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క వంటి వారు.. తెర వెనుక రాహుల్ రహస్య బృందం పరిస్థితిని చక్కబెడుతున్నారు. పాదయాత్ర నిర్వహిస్తున్న మల్లు.. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై మాట్లాడుతున్నారు. అక్రమాల పుట్ట అయిన ధరణిని తాము అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని ఆయన ప్రకటించారు. దాంతో ధరణి విషయంలో ఏకంగా సీఎం కేసీఆర్ మాట్లాడాల్సి వచ్చింది. ఇక తెరవెనుక పావులు కదుపుతున్న రాహుల్ గాంధీ రహస్య బృందం పార్టీలోకి ఎవరెవరిని చేర్చుకోవాలనే అంశంపై దృష్టి సారించారు. చాలా కాలంగా ఇద్దరు తెలంగాణ నేతలు ఏ పార్టీలో చేరతారా అన్న చర్చ జరుగుతోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ ఎంపి, కోట్లకు పడగలెత్తిన కాంట్రాక్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారన్న విషయం తాజాగా ఒక కొలిక్కి వచ్చినట్లు కనిపిస్తోంది. వీరిద్దరిని చేర్చుకునేందుకు అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ యధాశక్తి ప్రయత్నించినప్పటికీ చివరికి రాహుల్ రహస్య బృందంతో జరిపిన సమాలోచనలే ఫలితమిచ్చినట్లు బోధపడుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ ఇద్దరు నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడం ఖరారైంది. జూన్ 15 తర్వాత ఎప్పుడైనా వీరిద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే ఖమ్మం పాలిటిక్స్ ఆసక్తికరమైన మలుపు తిరుగుతున్నట్లు కనిపిస్తోంది.

నిజానికి అన్ని ప్రధాన పార్టీలు ఉమ్మడి ఖమ్మం జిల్లాపై దృష్టి సారించాయి. కేసీఆర్ పార్టీ గత రెండు ఎన్నికల్లో ఇక్కడ సానుకూల ఫలితాలు పొందలేకపోయినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పావులు కదిపి గెలిచిన ఎమ్మెల్యేలను పార్టీలోకి రప్పించుకుంది. ఉమ్మడి ఖమ్మం పరిధిలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు పట్టున్నట్లు గత ఎన్నికల ఫలితాలు చాటాయి. కానీ ఈ రెండు పార్టీల తరపున గెలిచిన వారు గులాబీ దండులో చేరిపోయారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని 10 సీట్లపై కన్నేసింది. గతంలో ఇక్కడ పాదయాత్ర చేసిన రేవంత్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది సీట్లలో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి.. రాష్ట్రవ్యాప్తంగా వంద సీట్లు దాటేసి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఆయన చేసిన ప్రకటన సాక్షాత్కారం కావాలంటే ప్రస్తుత నాయకత్వ బలిమికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలవడం అనివార్యమని కాంగ్రెస్ నాయకత్వం గుర్తించింది. దానికి అనుగుణంగా పావులు కదిపింది. వీరి ప్రయత్నాలకు కర్నాటక ఫలితాలు కూడా తోడవడంతో పొంగులేటి, జూపల్లి కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. వీరు అనుకుంటున్నట్లుగా తెలంగాణలో కాంగ్రెస్ విజృంభణ వుంటుందా అంటే ఇప్పుడే ఏమీ చెప్పలేని పరిస్థితి. ఖమ్మం జిల్లాపై ప్రధాన పార్టీలు ఫోకస్ చేశాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున ఒక్కరిని కూడా అసెంబ్లీ మెట్లక్కనీయబోనని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన ప్రకటన జిల్లాల్లో కలకలం రేపింది. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీటుగా స్పందించారు. పొంగులేటి తన వాపును చూసి బలుపు అనుకుంటున్నారంటూ పువ్వాడ సెటైర్లు వేశారు. పొంగులేటి ఎక్కడ్నించి పోటీ చేసినా ఓడిస్తామని పువ్వాడ సవాల్ చేశారు. వీరి సవాళ్ళు ఎలా వున్నప్పటికీ.. పువ్వాడ మాటల్లో ఒకటి స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణాలో అన్ని చోట్ల రెండు ఎన్నికల్లో సానుకూల ఫలితాలు రాబట్టుకున్నా ఖమ్మం జిల్లాలో మాత్రం ప్రత్యక్ష ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పెద్దగా ఏమీ సాధించలేదు. ఎన్నికల తర్వాత గెలిచిన వారిని లాక్కోవడంలో మాత్రం గులాబీ పార్టీ సక్సెస్సయ్యింది. అయితే ఈసారి దాన్ని తిరగరాయాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఆ బాధ్యతలను ప్రస్తుతానికి మంత్రి పువ్వాడ చూస్తున్నా.. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు, మంత్రి కేటీ రామారావు ఖమ్మం జిల్లాపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఆ మధ్య ఖమ్మం జిల్లాలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి వెళ్ళిన కేటీ రామారావు.. చాన్నాళ్ళుగా యాక్టివ్‌గా లేని రాజకీయ దురంధరుడు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును ఆ భేటీలో యాక్టివ్‌గా కనిపించేలా జాగ్రత్తపడ్డారు. అయితే, తుమ్మలకు పాలేరు సీటిచ్చే విషయంలో బీఆర్ఎస్ అధినాయకత్వానికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయి. ఈ సీటులో గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన కందాల ఉపేందర్ రెడ్డి ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో తనకే టిక్కెట్ అని పదేపదే చెప్పుకుంటున్నారు.

ఈక్రమంలో తుమ్మలను ఎలా బుజ్జగిస్తారనేది ఆసక్తి రేపుతోంది. ఏది ఏమైతేనేం బీఆర్ఎస్ పార్టీకి ఉమ్మడి ఖమ్మం జిల్లాపై పట్టు సాధించడం వచ్చే ఎన్నికల్లో కీలకం కాబోతోంది. 2004 కంటే ముందు జిల్లాల్లో బలంగా వున్న వామపక్షాలు ఆ తర్వాత తమ ప్రభను కోల్పోయి చతికిలా పడ్డాయి. ఏదో ఒక పార్టీతో జతకడితేగానీ ఒకటో అరో సీటును గెలుచుకునే హీన స్థితికి చేరాయి. ఈక్రమంలో మునుగోడు ఉప ఎన్నిక తర్వాత బీఆర్ఎస్ పార్టీ సాన్నిహిత్యాన్నే కోరుకుంటున్నాయి. ఇదే జరిగితే ఖమ్మం జిల్లాలో చెరో సీటును అడిగే పరిస్థితి వుంది. ఖమ్మం హెడ్ క్వార్టర్‌ని సీపీఐ అడిగే అవకాశం వున్నా.. అక్కడ మంత్రి పువ్వాడ పాగా వేశారు. గతంలో కమ్యూనిస్టుల నేపథ్యమే వున్న పువ్వాడ.. ఖమ్మం ఖిల్లాను వదులుకోవడానికి ఎంతమాత్రం సిద్దంగా లేరు. ఇక సీపీఎం భద్రాచలం సీటును ఆశిస్తోంది. ఈ రెండు సీట్ల విషయంలో బీఆర్ఎస్ పార్టీ వామపక్షాలతో ఎలా డీల్ చేస్తుందన్నది ఆసక్తి రేపుతోంది. ఇక కాంగ్రెస్ పార్టీకి ముందు నుంచి ఖమ్మంలో మంచి ఓటు బ్యాంకు వుంది. 2004కు పూర్వం వున్న వామపక్షాల ఓటు బ్యాంకును కాంగ్రెస్ పార్టీ తమవైపు మళ్ళించుకుంది. ఫలితంగా ఆ తర్వాత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గణనీయమైన సీట్లను గెలుస్తూ వస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరి, ప్రస్తుత సీఎల్పీ అధ్యక్షుడు మల్లు భట్టి విక్రమార్క వంటి సీనియర్ నేతలున్నారు. ఇపుడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒకప్పుడు రేణుకా చౌదరిపైనే విజయం సాధించి లోక్‌సభకు వెళ్ళారు. ఆయన ఈసారి అసెంబ్లీకి పోటీ చేస్తే ఒకే.. అలా కాకుండా ఎంపీగా పోటీ చేయాలనుకుంటే మాత్రం ఆయనకు రేణుకా చౌదరి రూపంలో పెద్ద హర్డిలే ముందుంటుంది. ఖమ్మంలో ఎక్కువ సీట్లను గెలుచుకునేందుకు పావులు కదుపుతున్న కాంగ్రెస్ నేతలు.. పొంగులేటిని చేర్చుకునే విషయంలో సక్సెస్సయ్యారు. దీనికి కొనసాగింపుగా త్వరలో ఖమ్మం కేంద్రంగా భారీ బహిరంగ సభకు వారు ప్లాన్ చేస్తున్నారు. దానికి అగ్రనేత ప్రియాంక వధేరాను రప్పించబోతున్నారు. ఈ ప్రయత్నాలు గనక సానుకూలమైతే ఖమ్మం ఖిల్లా తమదేనని గాంధీ భవన్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. ఇక ఖమ్మం జిల్లా నామమాత్రపు బలమున్న బీజేపీ కూడా అక్కడ ఎలాగైనా పాగా వేయాలని పావులు కదుపుతోంది. ఇందుకోసం పొంగులేటిని చేర్చుకోవడం ఉత్తమమని భావించి దాదాపు ఆరు నెలల పాటు ఆయన్ను చేర్చుకోవడంపై కమలనాథులు దృష్టి పెట్టారు. కానీ ఆయన చివరికి కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గుచూపుతున్నట్లు బోధపడిన తర్వాత చేరికల కమిటీ కన్వీనర్‌గా వున్న ఈటల రాజేందర్ నైరాశ్యపు మాటలు మాట్లాడారు. రాజేందర్ మాటలు పార్టీలో కలకలం రేపాయి. కర్నాటక ఫలితాలు తమ ఆకర్ష స్కీమ్‌కు గండికొట్టాయన్న కంక్లూజన్‌కి వచ్చిన బీజేపీ నేతలు రెండు, మూడు వారాలుగా స్తబ్ధుగా మారిపోయారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల నాటికి కోలుకోలేమని అనుకున్నారేమో ప్లాన్ బీకి తెరలేపారు కమలనాథులు.

ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో ఇప్పటికీ ఓటు బ్యాంకును కలిగి వున్న చంద్రబాబునాయుడుకు కబురు పెట్టారు. ఢిల్లీకి పిలిపించుకుని మంతనాలు నెరిపారు. మంతనాల సారాంశమేమిటో ఇరు పార్టీలు అధికారికంగా వెల్లడించనప్పటికీ.. ఈ రెండు పార్టీలు రెండు తెలుగు రాష్ట్రాలలో పొత్తు దిశగా అడుగులు వేస్తున్నాయన్న ఊహాగానాలు మాత్రం జోరందుకున్నాయి. తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో ఇక మునుగడ అసాధ్యం అనుకుంటున్న తరుణంలోను ఖమ్మం జిల్లా ఓటర్లు టీడీపీ పక్షాన నిలబడ్డారు. టీడీపీకి అండగా నిలిచే సామాజిక వర్గం ఓటర్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద సంఖ్యలోనే వున్నారు. వీరిని దగ్గర చేసుకునేందుకు చంద్రబాబుతో చేతులు కలిపే దిశగా బీజేపీ అగ్రనాయకత్వం అడుగులు పడుతున్నట్లు అర్థం చేసుకోవచ్చు. ఇక బీజేపీలో నెంబర్ టూ గా భావించే హోం మంత్రి అమిత్ షా జూన్ 15న ఖమ్మం జిల్లాలో నిర్వహించే సభలో పాల్గొనబోతున్నారు. ఒకేరోజున ఆయన అటు ఏపీ సభలోను, తెలంగాణ సభలోను పాల్గొనబోతున్నారు. ఇలా ఖమ్మంలో బలపడేందుకు బీజేపీ యత్నం చేస్తోంది. ఇక ఖమ్మంలో పాగా వేసేందుకు దివంగత వైఎస్ఆర్ కూతురు వైఎస్ షర్మిల కూడా ప్రయత్నిస్తున్నారు. ఆమె పాలేరులో పోటీ చేయడం ద్వారా జిల్లాలో కనీసం రెండు, మూడు సీట్లను కైవసం చేసుకోవాలని ఆమె భావిస్తున్నారు.

## చేతి వృత్తుల వారికి లక్ష

- ఇవాళ మంచిర్యాలలో ప్రారంభం

నిజామాబాద్, జూన్ 8 (తీన్మార్ న్యూస్) :

చేతి వృత్తులు, కుల వృత్తుల వారికి తెలంగాణ ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. అర్హులైన వారి కోసం వెబ్ సైట్ లాంచ్ చేశారు. ఈ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. కులవృత్తులు, చేతివృత్తుల చేసుకుని జీవనం సాగించే వారికి తెలంగాణ ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తుంది. ఈ సాయానికి అర్హులైన వారి కోసం వెబ్ సైట్ ను లాంచ్ చేశారు మంత్రి గంగుల కమలాకర్. ఫొటో, ఆధార్, కుల ధృవీకరణ పత్రం సహా 38 కాలమ్ లతో సరళమైన అప్లికేషన్ ను వెబ్ సైట్ ద్వారా పూర్తిచేయాల్సి ఉంటుంది. అర్హులైన చేతి వృత్తులు, కుల వృత్తుల వారు తక్షణమే అప్లై చేసుకోవడానికి అవకాశం కల్పించింది రాష్ట్ర ప్రభుత్వం. కులవృత్తి, చేతివృత్తులకు సంబంధించిన పనిముట్లు, ముడిసరకు కొనుగోలుకు ఈ ఆర్థిక సాయం చేయనున్నారు. చ్చిన ధరఖాస్తులను జిల్లా యంత్రాంగంతో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. చేతి వృత్తిదారుల జీవితాలలో వెలుగులు నింపి, వారి ఆర్థిక భరోసాను అందించడంతో పాటు గౌరవప్రదమైన జీవనం కొనసాగించేందుకు సీఎం కేసీఆర్ నిరంతరం తపన పడుతుంటారని, ఈ పథకం ద్వారా వారి జీవితాల్లో ఆర్థిక స్వావలంబనకు అవకాశం ఏర్పడు తుందన్నారు. లబ్ధిదారులు వృత్తి పనిముట్లు, ముడిసరుకు కొనడానికి ఈ నిధులు ఉపయోగపడుతాయన్నారు.

## తెలుగుదేశం పార్టీలో సభ్యుడిని మాత్రమే..

- బీజేపీ, టీడీపీ పొత్తు పై స్పందించే స్థాయి నాది కాదు
- ప్రస్తుతం నాకు పార్టీ మారే ఆలోచన లేదు
- ఎంపీ కేశినేని నాని నేడు కీలక వ్యాఖ్యలు

విజయవాడ, జూన్ 8 (తీన్మార్ న్యూస్) :

ఎంపీ కేశినేని నాని నేడు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను తెలుగుదేశం పార్టీలో సభ్యుడిని మాత్రమేనన్నారు. తనకు ఎటువంటి పదవులూ లేవన్నారు. కేంద్ర హోం మత్రి అమిత్ షా, టీడీపీ అధినేత చంద్రబాబు కలయికపై తాను ఏమీ చెప్పలేనన్నారు. అభివృద్ధి విషయంలో తాను పార్టీలు చూడబోనన్నారు. అందరినీ కలుపుకుని ప్రజల కోసం పనిచేస్తానన్నారు. ఎవరో ఏదో తన మీద ప్రచారం చేశారని తాను స్పందించబోనన్నారు. తాను ఏదీ చేసినా మెచ్చుకునే వాళ్లు, తిట్టుకునే వాళ్లు ఉంటారన్నారు. తాను రాజకీయాల్లో ఏం చేస్తాననే దాని పై తనకు స్పష్టత ఉందని కేశినేని నాని తెలిపారు.

**నన్ను తిట్టినోళ్ల ఫొటోలు కూడా..**

"మోదీ, చంద్రబాబు, జగన్‌లను మంచిగా, చెడుగా చూసేవాళ్లు ఉంటారు. సోషల్ మీడియాలో వాళ్లు ఏదో ప్రచారం చేస్తే నాకు సంబంధం లేదు. ప్రజాప్రతినిధిగా గెలిచాక ప్రాంతం, ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తా. నా గురించి ఎవరేమి అనుకున్నా నేను పట్టించుకోను. ప్రజలు కోరుకుంటే పార్టీ సీటు ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా గెలుస్తా అన్నాను. అంతిమంగా గెలుపోటములు ప్రజలు నిర్ణయిస్తారు. నా పార్టీ కార్యాలయంపై బ్యానర్లు చూడండి. నన్ను తిట్టినోళ్ల ఫొటోలు కూడా నా ఫ్లెక్సీలో ఉన్నాయి. అసలు పార్టీలో ఇన్‌చార్జి లు ఎవరు...? వాళ్లంతా గొట్టంగాళ్లు. విజయవాడ ప్రజలంతా నాతో కంఫర్ట్ బుల్‌గా ఉన్నారు" అని కేశినేని నాని అన్నారు.

**మహానాడుకు నాకు ఆహ్వానం లేదు..**

"టీడీపీ మాహానాడుకు నాకు ఆహ్వానం లేదు. నేను ఒక ఎంపీని... అక్కడ రామ్మోహన్ నాయుడికి తప్ప ఇతర ఎంపీలకు పని లేదు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ ఆఫీసు పెట్టారు. ఎంపీగా నాకు అసలు ఆహ్వానం లేదు.. మా పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వెళ్లారు. పార్టీ కార్యాలయం పెట్టిన వ్యక్తి.. పొలిట్ బ్యూరో సభ్యుడైన నన్ను పిలవ లేదు. ఇన్‌చార్జిల పేరుతో హడావుడి చేసే వాళ్లు గొట్టంగాళ్లు.. ఢిల్లీకి చంద్రబాబు వస్తున్నట్లు సమాచారం ఇచ్చారు. బాధ్యతగా వెళ్లి మా అధినేతను కలిశాను. బీజేపీ, టీడీపీ పొత్తు పై స్పందించే స్థాయి నాది కాదు. నాకు ప్రజల్లో మంచి పేరు ఉంది కాబట్టే అన్ని పార్టీల్లో నా పేరుపై చర్చ సాగుతోంది. ప్రస్తుతం నాకు పార్టీ మారే ఆలోచన లేదు.. చిర్రెత్తితే అప్పుడు ఆలోచిస్తా" అని కేశినాని నాని తెలిపారు.

## మున్సిపాల్టీలకు ఈ ఆటోలు

విజయవాడ, జూన్ 8 (తీన్మార్ న్యూస్)

రాష్ట్రాన్ని క్లీన్ ఏపీగా మార్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధృడ సంకల్పం ముందుకు వెళ్తున్నారు. ఇందులో భాగంగా చిన్న మున్సిపాలిటీల్లోనూ చెత్త సేకరణకు పర్యావరణహితంగా ఉండే ఈ?ఆటోలను గురువారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద సీఎం జగన్ జెండా ఊపి ప్రారంభించారు. రూ.4.10 లక్షల విలువైన 516 ఈ?ఆటోలను మొత్తం రూ.21.18 కోట్ల వ్యయంతో కొనుగోలు చేశారు. వీటిని 36 మున్సిపాల్టీలకు పంపిణీ చేయనున్నారు. ఈ ఆటో సామర్థ్యం 500 కిలోలు. మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తూ ఈ? ఆటోల డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72 కోట్లతో 123 మున్సిపాలిటీల్లోని 40 లక్షల కుటుంబాలకు తడి, పొడి, హానికర వ్యర్థాల సేకరణకు నీలం, ఆకుపచ్చ, ఎరుపు రంగుల్లోని 120 లక్షల చెత్త బుట్టలను గ్రామాలు, నగరాలు, పట్టణాల్లో పంపిణీ చేశారు. గ్రేడ్?1 ఆపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు 2,525 పెట్రోల్, డీజిల్, సీఎన్జీ గార్బేజ్ టిప్పర్లను వినియోగిస్తోంది. అలాగే గుంటూరు, విశాఖపట్నంలలో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులు ప్రారంభించింది. 81 మున్సిపాలిటీల్లో రూ.156.61 కోట్లతో 135 చెత్త బదిలీ స్టేషన్లను (జీటీఎస్) ఏర్పాటు చేస్తోంది సీఎం జగన్ ప్రభుత్వం. ఒఖలో 71 ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులు, 29 చెత్త నుంచి కంపోస్ట్ ప్రాజెక్టులు, 4 బయో-మిథనాల్ ప్రాజెక్టులు తడి చెత్త నిర్వహణ కోసం ఉన్నాయి. లక్ష కంటే తక్కువ జనాభా ఉన్న 66 మున్సిపాలిటీల్లో ప్రభుత్వం రూ.1,445 కోట్లతో 206 సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను నిర్మిస్తోంది. 1 లక్ష కంటే తక్కువ జనాభా ఉన్న 55 మునిసిపాలిటీలలో ఫేకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లను (ఎఫ్ఎస్‌టిపి) కూడా ప్రవేశపెట్టాలని యోచిస్తున్నారు.

## మరి కాసేపట్లో పెళ్లి... అంతలోనే

విజయనగరం, జూన్ 8 (తీన్మార్ న్యూస్)

పెళ్లి బజాలతో సంతోషంగా ఉండాల్సిన పెళ్లింట విషాదం నిండింది. మరికాసేపట్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన నవ వరుడు అనంతలోకాలకు వెళ్లిపోయాడు. ఇంతకీ ఏం జరిగిందంటే. విజయనగరం జిల్లా రాజంకి చెందిన సూర్యరావుకు ఇటీవల వివాహం నిశ్చయమైంది. గురువారం అర్థ రాత్రి 12.55 గంటలకు ముహుర్తం ఖరారు చేశారు. అయితే రాత్రి ఇంట్లో ఉక్కపోతగా ఉందని భావించిన సూర్యరావు మేడపై పడుకుందామని వెళ్లాడు. అయితే అంతలోనే గాఢ నిద్రలోకి జారుకున్నాడు.

## నకిలీ విత్తనాల ముఠా గుట్టు రట్టు

వరంగల్, తీన్మార్ న్యూస్

నకిలీ విత్తనాల తయారీదారులను ముఠా సభ్యులను వరంగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుండి సుమారు రెండు కోట్ల 11 లక్షలు విలువ గల నకిలీ విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ విత్తనాలతో పాటు ఒక డీసీఎం ఒక కారులతో పాటు విత్తనాల తయారీ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. 15మందిని అరెస్ట్ చేసిన పోలీసులు 21లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. నకిలీ విత్తనాల తయారు చేస్తున్న ముఠాలో మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పోలీస్ కమిషనర్ రంగనాథ్ తెలిపారు. రైతులను మోసం చేసిన నకిలీ ఎరువులు విత్తనాలు అమ్మకం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పక్కా సమాచారంతో దాడులు చేశామని.. నిందితుల పై పీడీ యాక్ట్ పెడుతున్నామని తెలిపారు.

## ఆగని ధరణి దుమారం

హైదరాబాద్, జూన్ 8 (తీన్మార్ న్యూస్) :

ధరణి పోర్టల్ వివాదం తెలంగాణలో పెను రాజకీయ ప్రకంపనలనే రేపుతోంది. ఇటీవల నిర్మల్ కలెక్టరేట్ ప్రారంభం, నాగర్ కర్నూల్ లో కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్ పై చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రతిపక్ష పార్టీలలో కాకరేపుతున్నాయి. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపేద్దాం అన్న పార్టీలనే బంగాళాఖాతంలో కలిపేయాలంటూ కాంగ్రెస్, బీజేపీలపై అగ్గిమీద గుగ్గిలంలా రెచ్చిపోయారు సీఎం కేసీఆర్. ధరణి పోర్టల్ గ్రామీణ స్థాయిలో అవినీతి వ్యవస్థకు చెక్ పెట్టిందని కేసీఆర్ అంటున్నారు. గత ప్రభుత్వాల హయాంలో రైతులు తమ భూములపై హక్కు పొందేందుకు, పాస్ బుక్ లో తమ భూములు నమోదు చేయించుకునేందుకు చెప్పులరిగేలా తిరగాల్సి వచ్చేదని, ధరణి పోర్టల్ వచ్చాక ఆ పరిస్థితి మారిపోందంటున్నారు. కేవలం ధరణి పోర్టల్ కారణంగా రైతులకు రైతు భరోసా మొదలు రైతు భీమా వరకు బటన్ నొక్కిన వెంటనే నేరుగా రైతుల ఖాతాల్లోకి చేరుతోందన్నారు. గత ప్రభుత్వాల్లో జరిగిన వీఆర్వోల దోపిడీకి ధరణి పోర్టల్ వల్లనే చెక్ పెట్టగలిగామని కేసీఆర్ పదే పదే చెబుతున్నారు. రైతుల భూములు ఒక్కసారి ధరణి పోర్టల్ లో నమోదైతే, వాటిని మార్చాలంటే ఎమ్మార్వో నుంచి రెవెన్యూ శాఖ మంత్రివరకు సైతం ఎవరూ మార్చలేరని, చివరికి సీఎం కేసీఆర్ సైతం మార్చడం సాధ్యంకాదన్నారు. కేవలం రైతు మాత్రమే తన వేలిముద్రతో మార్పులు చేసుకోవడం సాధ్యమవుతుందని.. అంతలా రైతు భూములను పారదర్శకంగా డిజిటలైజేషన్ చేశామంటున్నారు కేసీఆర్. అధికారపార్టీ బీఆర్ఎస్ వాదన ఇలా ఉంటే.. ప్రతిపక్ష పార్టీల గొంతు మరోలా వినిపిస్తోంది.

ధరణి పోర్టల్ వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయని కాంగ్రెస్, బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. హక్కుదారుడి పేరుతో పట్టా ఉండి, కొన్ని దశాబ్దాలుగా భూమి సాగు చేస్తున్నా ధరణి పోర్టల్ లో మాత్రం హక్కుదారుడి పేరుతో కాకుండా వేరే వారి పేరుతో సాగుభూమి నమోదవుతున్న ఘటనలు అనేకం జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా మండలాల్లో ఏర్పాటు చేసిన ధరణి పోర్టల్ ఆపరేటర్ల వ్యవస్థలో అనేక లోపాలున్నాయంటున్నారు. భూములు రికార్డుల నుండి తొలగించి, వాటిని ధరణిలో చేర్చాలంటే లంచాలు డిమాండ్ చేస్తున్నారంటూ కొందరు ఆపరేటర్లపై విమర్శలు గుప్పిస్తున్నారు. వ్యవసాయ భూములు డిజిటలైజేషన్ చేయడం ద్వారా నేరుగా లబ్దిదారులైన రైతులకే ప్రభుత్వ పథకాలు వర్తించేలా చేయడంతో పాటు ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదాలకు చెక్ పెట్టాలనేది బీఆర్ఎస్ సర్కార్ ఉద్దేశ్యం. ఆలోచన మంచిదే అయినా ఆచరణలో సమస్యలు తలెత్తితే విమర్శలు తప్పదు. ధరణి పోర్టల్ విషయంలో ఇదే జరుగుతోందని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వం సంకల్పం మంచిదైనా క్షేత్రస్థాయిలో లబ్దిదారులు సమస్యలు ఎదుర్కోవడంతో తీవ్ర విమర్శలు ఎదుర్కుంటోంది. ధరణి పోర్టల్ వేగంగా అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో మండలానికో ఆపరేటర్లను నియమించింది కేసీఆర్ సర్కార్. ఎమ్మార్వోలకు సహకరిస్తూ సాంకేతిక లోపాలను సరిదిద్దుతూ రైతుల భూములను డిజిటలైజేషన్ చేయాలి. కానీ ఇప్పుడు అదే ఆపరేటర్ల వ్యవస్థ ధరణి పోర్టల్ ఇంతలా విమర్మలు ఎదుర్కోవడానికి ప్రధాన కారణమనే వాదనలు వినిపిస్తున్నాయి.

రికార్టులలో ఉన్న భూములు తొలగించి, తిరిగి వాటిని చేర్చడానికి లంచాలు డిమాండ్ చేయడమనేది ప్రధానంగా ధరణిపై వస్తున్న ఆరోపణ. రహదారుల ప్రక్కన ఉన్న భూములను ధరణి పోర్టల్ లో కలిపేయడం, భూ యజమానికి సమాచారం లేకుండా హక్కుదారుల పేర్లు తొలిగించడం, భూయజమాని బ్రతికే ఉన్నా.. చనిపోయినట్లుగా చిత్రీకరించి, ఆ భూమిని మరొకరిపేరుతో ధరణి పోర్టల్ లో నమోదు చేయడం ఇలా ఒకటేమిటి అనేక అవకతవకలున్నాయంటున్నాయి ప్రతిపక్షపార్టీలు. తాము అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపేస్తామంటూ తీవ్ర విమర్శలతో విరుచుకుపడుతోంది కాంగ్రెస్ పార్టీ. బీజేపీ సైతం నిరసనలు, ఆరోపణలతో ధరణి పోర్టల్ కు వ్యతిరేకంగా పోరాడుతోంది. అయితే ప్రతిపక్ష పార్టీలకు గట్టి కౌంటర్ ఇవ్వడంతోపాటు ధరణి పోర్టల్ విషయంలో వెనక్కు తగ్గబోమన్నట్లుగా తాజాగా కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. ధరణి పోర్టల్ ఎత్తివేస్తే తిరిగి మళ్లీ జమిందారీ వ్యవస్ద వస్తుంది. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలు సైతం ధరణి పోర్టల్ పై ప్రశంసల కురిపిస్తున్నాయి. సమస్యలు పరిష్కరిస్తాం కానీ ధరణి పోర్టల్ ఎత్తివేసే ప్రసక్తేలేదంటోంది బీఆర్ఎస్. ధరణి పోర్టల్ అంశంపై సీఎం కేసీఆర్ పదే పదే వ్యాఖ్యలతో తెలంగాణలో మరోసారి ధరణి పొర్టల్ పొలిటిక్ అగ్గి రాజేయడంతోపాటు రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ప్రధాన అస్త్రంలా మారుతుందా అనేది ఆసక్తికరంగా మారింది.

## సుప్రీంకోర్టులో అవినాష్ రెడ్డి, మాగుంట రాఘవ బెయిల్స్ భవిష్యత్

న్యూఢిల్లీ, జూన్ 8(తీన్మార్ న్యూస్) :

మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో ఎంపీ అవినాశ్ రెడ్డికి ఇచ్చిన ముందస్తు బెయిల్ ను రద్దు చేయాలంటూ... సునీత దాఖలు చేసుకున్న పిటిషన్ ను శుక్రవారం సుప్రీంకోర్టులో మెన్షన్ చేసే అవకాశం ఉంది. గురువారం సుప్రీం వెకేషన్ బెంచ్ ముందు నేడు సునీత తరపు సీనియర్ లాయర్ సిద్ధార్థ్ లూథ్రా ప్రస్తావించారు. ఈ మేరకు సునీత పిటిషన్‌ను శుక్రవారం మెన్షన్ చేయడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. అవినాశ్‌కు గత నెల 31న తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సునీత సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అవినాశ్‌పై మోపిన అభియోగాలన్నీ చాలా కీలకమైనవని పిటీషన్‌లో సునీత పేర్కొన్నారు. సీబీఐ మోపిన అభియోగాలను హైకోర్టు సరిగ్గా పరిగణలోకి తీసుకోలేదని పిటిషన్‌లో సునీత పేర్కొన్నారు. హైకోర్టు తీర్పులో కొన్ని లోపాలున్నాయని కూడా సునీత తెలిపారు. అవినాశ్ ముందస్తు బెయిల్‌ను సీబీఐ సైతం వ్యతిరేకిస్తోందని పిటిషన్‌లో వెల్లడించారు. సునీత పిటీషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంలో సీబీఐ సైతం వాదనలు వినిపించే అవకాశం ఉంది. నాంపల్లి కోర్టు లో వివేక కేస్ విచారణను జూన్ 16 కు వాయిదా వేసింది సిబిఐ కోర్టు. భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి లను కోర్ట్ లో హాజరు పరిచారు. ఇప్పటికే భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ వేశారు. శుక్రవారం కోర్టు తీర్పు వెల్లడించనుంది. తన ఆరోగ్యం దృష్యా బెయిల్ ఇవ్వాలని భాస్కర్ రెడ్డి కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను పరిగణలోకి తీసుకున్న కోర్టు అటు భాస్కర్ రెడ్డి లాయర్ ఇటు సీబీఐ వాదనలను వింది. అలాగే ఇంప్లీడ్ గా ఉన్న సినీత కూడా వాదనలు వినిపించారు. భాస్కర్ రెడ్డి ఆరోగ్య దృష్యా బెయిల్ ఇవ్వాలని ఉమామహేశ్వర్ రావు కోరగా..బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ వాదనలు వినిపించింది. అయితే వాదనలను రాతపూర్వకంగా ఇవ్వాలని కోర్టు సూచించింది. తీర్పును శుక్రవారం ప్రకటించే అవకాశం ఉంది. మరో వైపు ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితుడిగా ఉన్న మాగుంట రాఘవ బెయిల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. రాఘువ బెయిల్‌పై కూడా శుక్రవారం విచారించిందుకు సుప్రీం అనుమతి ఇచ్చింది. ఈ కేసుకు సంబంధించి నిన్న రాఘవకు రెండు వారాల మధ్యంతర బెయిల్‌ను ఢిల్లీ హైకోర్టు మంజూరు చేసింది. మాగుంట రాఘవకు మధ్యంతర బెయిల్‌కు ఆయన చూపిన కారణాలు సరైనవి కావని ఈడీ పేర్కొంది.

# పేపర్ లీకేజీపై సిట్ చార్జీ షీటు

హైదరాబాద్, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. నిందితులపై అభియోగపత్రంలో 37 మంది పేర్లు చేర్చనున్నట్లు తెలుస్తోంది. న్యాయ సలహా తీసుకొని వచ్చే వారంలో అభియోగపత్రం దాఖలు చేసే యోచనలో సిట్ అధికారులు ఉన్నట్లు సమాచారం. పేపల్ లీకేజీ కేసులో సిట్ అధికారులు ఇప్పటి వరకు 50 మందిని అరెస్ట్ చేశారు. ఇందులో 15 మంది నిందితులు బెయిల్ పై బయటకి వచ్చారు. ప్రధాన నిందితుడు ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డితో పాటు మిగతా నిందితులు జైల్లోనే ఉన్నారు. అనుబంధ అభియోగ పత్రం (ఛార్జ్ షీటు)లో మిగతా నిందితుల పేర్లను చేర్చే యోచనలో సిట్ అధికారులు ఉన్నారు. మరోవైపు డీఈ పూల రమేష్ అరెస్టుతో ఈ కేసు కొత్త మలుపు తిరుగుతోంది. నిందితుడు డీఈ పూల రమేష్ కొందరు అభ్యర్థులతో హైటెక్ మాస్ కాపీయింగ్ చేయించాడు. డీఈ ప్రశ్నా పత్రాన్ని దాదాపు 80 మందికి విక్రయించినట్లు సిట్ అదికారుల దర్యాప్తులో తేలింది. దీంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మే వ తేదీన కోర్టు అనుమతితో కస్టడీకి తీసుకున్న విద్యుత్ శాఖ డీఈ రమేష్ రెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ క్రమంలోనే నిందితుడు షాకింగ్ విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. డీఈ రమేష్ ద్వారా ఓ మాజీ ఎంపీటీసీ కూతురు కూడా ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్ పరీక్ష రాసినట్లు వెల్లడి అయింది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో దర్యాప్తు వేగాన్ని పెంచిన సిట్ అధికారులు ఇటీవల వరంగల్ జిల్లా విద్యుత్ శాఖలో డీఈగా పని చేస్తున్న రమేష్ ను అరెస్ట్ చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే విచారణలో ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్, డీఏఓ పరీక్షల ప్రశ్నాపత్రాలను 40 మందికి ఇవ్వడంతోపాటు హైటెక్ పద్ధతిలో మాస్ కాపీయింగ్ చేయించినట్లు తేలింది. ఈ క్రమంలోనే డీఈ రమేష్ ను విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ అధికారులు నాంపల్లి కోర్టు అనుమతితో అతడిని ఆదివారం కస్టడీకి తీసుకున్నారు. విచారణలో కరీంనగర్ జిల్లా బొమ్మకల్ మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ కూతురు రమేష్ ద్వారా ఏఈఈ సివిల్, జనరల్ నాలెడ్జ్ పరీక్ష రాసినట్లు తేలింది. శ్రీనివాస్ ను కిలిసిన రమేష్ 75 లక్షలకు ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడి అయింది. ఈక్రమంలోనే ఆ ఎంపీటీసీ కూతురు పరీక్ష రాయగా... ఎలక్ట్రానిక్ డివైజ్ ద్వారా ఆమెకు రమేష్ జవాబులు చేర వేసినట్లు తెలిసింది. ఈ ఘటనలో ఎంపీటీసీతో పాటు ఆయన కూతురును కూడా విచారించేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు. ఇలా ఇప్పటి వరకు విచారణలో మొత్తం 80 మందికి డీఈ రమేష్ ప్రశ్నాపత్రాలు అమ్మినట్లు గుర్తించారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. చూడాలి మరి ముందు ముందు ఏం జరగనుందో.

# వైన్ కంపెనీ చీటింగ్

అదిలాబాద్, జూన్ 7 (తీన్మార్ న్యూస్) :

మంచిర్యాల జిల్లాలో వైన్ కంపెనీలో పెట్టుబడి పేరుతో భారీ మోసం జరిగింది. వాట్సాప్ గ్రూప్, యాప్ ద్వారా కేటుగాళ్లు కోట్లలో డబ్బులు కట్టించుకుని బోర్డు తిప్పేశారు.: మంచిర్యాల జిల్లాలో ఘరానా మోసం వెలుగుచూసింది. ది వైన్ కంపెనీ పేరుతో సోషల్ మీడియాలో గ్రూప్ క్రియేట్ చేసిన కేటుగాళ్లు... ఒక వైన్ బాటిల్ కొంటే 60 రోజుల్లో మూడింతలు ఇస్తామని అమాయకులకు వల విసిరారు. అధిక డబ్బుకు ఆశపడిన చాలా మంది కొనుగోలు చేశారు. కేటుగాళ్లు కొద్దిరోజులకే యాప్ క్లోజ్ చేశారు. దీంతో బాధితులు లక్షల్లో నష్టపోయారు. చైన్ మార్కెటింగ్ పచ్చిమోసం అని తెలిసినా... ప్రజలు ఈజీగా మోసపోతున్నారు. తక్కువ టైంలో ఎక్కువ సంపాదన అనే ఆశతో ఉన్న కాస్త డబ్బును కూడా పోగొట్టుకుంటున్నారు. తాజాగా మంచిర్యాల జిల్లాలో వైన్ బాటిల్ కొనుగోలు పేరిట కేటుగాళ్లు కోట్లు కొల్లగొట్టారు. పెట్టుబడి పెడితే రెట్టింపు వస్తుందని ఆశ చూపి డబ్బులు కట్టించుకుని పత్తాలేకుండా పోయారు.ది వైన్ కంపెనీలో.. ఒక వైన్ బాటిల్ కొనుగోలు చేస్తే... 60 రోజుల్లో మూడింతలు ఇస్తామని సైబర్ నేరగాళ్లు వల విసిరారు. ముందు కొందరిని జాయిన్ చేస్తే నెల నెలా జీతం కూడా ఇస్తామన్న ప్రకటించారు. డబ్బు వస్తుందని గుడ్డిగా నమ్మిన కొందరు.. ఆన్ లైన్ లో లక్షలు పెట్టి వైన్ బాటిల్స్ కొన్నారు. ముందుగా జనాన్ని నమ్మించేందుకు కొన్ని రోజుల పాటు రెట్టింపు నగదు ఇచ్చారు. ప్రజలతా నమ్మడంతో అవకాశం కోసం ఎదురుచూసి, పెట్టుబడి కోట్లకు చేరుకున్న తర్వాత... సేకరించిన సొమ్ముతో పరారయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా వేలాది మంది ఈ స్కామ్ లో డబ్బులు పోగొట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఎక్కువ మంది మంచిర్యాల జిల్లాకు చెందిన వారే ఉన్నట్లు సమాచారం .వాట్సాప్ లో ది వైన్ గ్రూప్ పేరుతో నిర్వాహకులు గ్రూప్ ను క్రియేట్ చేశారు. ఇందులో కొందరిని యాడ్ చేసి... తాము ఈ కంపెనీలో పెట్టుబడి పెడుతున్నామని నమ్మించారు. ఓ లింక్ పంపించి.. దాని ద్వారా పెట్టుబడి పెట్టాలని సూచించారు. ఒక వైన్ బాటిల్ కొనుగోలు చేస్తే రెండు నెలల్లో మూడు రెట్లు ఇస్తామని నమ్మించారు. రూ. 85 వేలతో వైన్ బాటిల్ కొనుగోలు చేస్తే ప్రతి రోజూ రూ. 12,300 చొప్పున ఇస్తామన్నారు. నమ్మించేందుకు ముందు కొన్ని రోజుల పాటు కొంతమందికి డబ్బులు చెల్లించారు. డబ్బులు వస్తున్నాయని ఆశపడి చాలా మంది ఈ గ్రూప్ లో జాయిన్ అయ్యారు. ఒక యాప్ క్రియేట్ చేసి.. గోవా కేంద్రంగా పనిచేస్తున్నామని ప్రజల్ని నమ్మించారు. వైన్ బాటిల్ పై పెట్టుబడి పెట్టడమే కాకుండా చైన్ సిస్టమ్ లో 230 మందిని ఈ సంస్థలో జాయిన్ చేస్తే నెల నెలా రూ. 20 వేల వరకు జీతం వస్తుందన్నారు. దీంతో చాలా మంది తమకు తెలిసిన వారిని ఈ గ్రూప్ లో జాయిన్ చేయించారు. మే 30 వరకూ యాప్ లో నగదు చెల్లింపులు బాగానే చేశారు. మే 30 నుంచి డబ్బులు చెల్లించడం ఆగిపోయింది. డబ్బులు రాకపోవడంపై నిర్వాహకులను కష్టమర్లు సంప్రదిస్తే... పొంతనలేని కబుర్లు చెప్పారు.డబ్బులు తిరిగి రావాలంటే పేపాల్ కొనండి, సర్వర్ కొనండి అంటూ మెసేజ్ లు పెట్టారు. అంతే కాకుండా రూ.4 వేల నుంచి రూ.20వేల వరకు పెట్టుబడి పెడితే మీ సొమ్ము తిరిగి వస్తుందని నమ్మించి మరికొందరిని మోసం చేశారు. ఈ మాటలు నమ్మి చాలామంది సర్వర్ రూ.8 వేలు పెట్టి కొన్నారు. అయినా డబ్బు తిరిగి రాకపోవడంతో మోసం పోయామని బాధితులు గుర్తించారు. లబోదిబో అంటూ పోలీసులను ఆశ్రయించారు.

# కమలంలో కోవర్టుల కల్లోలం

హైదరాబాద్, జూన్ 8 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుతున్నాయి. బహిరంగ తిట్టుకోవడానికి కూతవేటు దూరంలోనే నేతలు ఉంటున్నారు. ఇప్పటికే ఇన్‌డైరెక్ట్‌గా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత అసలే పార్టీ సమస్యల్లో ఉంటే ఇప్పుడు నేతల మధ్య విభేదాలు పుండు మీద కారం చల్లినట్టు ఉంటోంది. కర్ణాటక ఎన్నికల తర్వాత ఒక్కసారిగా పార్టీ నేతల ప్రవర్తనలో మార్పు వచ్చింది. ముఖ్యంగా వేరే పార్టీల నుంచి చేరిన వారు పక్కచూపులు చూస్తున్నారనే టాక్ గట్టిగానే వినిపిస్తోంది. మరికొందరు ఆపార్టీలో చేరుదామా అన్ని కొన్ని రోజులుగా ఆలోచించిన వాళ్లు ఇప్పుడు బీజేపీ వైపు చూడటానికే ఇష్టం పడటం లేదు. ఆ పార్టీలో ఉన్న వారిని ఎలా బయటకు లాగుదామా అని ఆలోచిస్తున్నారట. ఉన్న వాళ్లు బయటకు రావడానికైనా... వేరే పార్టీ వాళ్లు బీజేపీలోకి వెళ్లకపోవడానికైనా చెప్పే ఒకే ఒక కారణం కోవర్ట్. అదే కేసీఆర్ మనుషులు బీజేపీలో ఉన్నారని అక్కడ జరిగే పరిణామాలు, చేరికలు, ఇతర సమాచారాన్ని బీఆర్ఎస్‌కు ఉప్పు అందిస్తున్నారని ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నమాట. ఇప్పటి వరకు ఈ ఆరోపణలు వేరే పార్టీలో ఉండే వాళ్లు చేస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు అదే పార్టీకి చెందిన నేతలు వీటిని సమర్థిస్తున్నారు. తాజాగా బిజేపి నేత, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. తెలంగాణా బిజేపిలో కేసిఆర్ కోవర్టులున్నారని తేల్చి చెప్పేశారు. పార్టీలో జరుగుతున్న అంతర్గత సమావేశాల్లోని కీలక విషయాలు నేరుగా కేసిఆర్‌కు చేరవేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. కేసిఆర్‌కు నమ్మిన బంటులుగా ఉంటూ బిజేపికి చేటు చేస్తున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణ బిజేపిలో ఉన్న కేసిఆర్ కోవర్టుల పేర్లు ఇప్పటికే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని, పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు నందీశ్వర్ గౌడ్. కాబట్టే కోవర్టులపై అధిష్టాన పెద్దలకు ఫిర్యాదు చేసానంటున్నారు. తెలంగాణ బిజేపి వ్యవహారాల ఇన్ ఛార్జ్ తరుణ్ చుగ్, సునీల్ బన్సల్‌కు కోవర్టు పేర్లు చెప్పడంతోపాటు ఆధారాలను సమర్పించానని తెలిపారు. త్వరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారి పేర్లు సైతం వెల్లడిస్తానని తెలిపారు.తెలంగాణలో బిజేపికి లక్షల మందికిపైగా కమిటెడ్ కార్యకర్తలున్నారని, వారిని గందరగోళ పరిచేలా ఓ నలుగురు నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు నందీశ్వర్ గౌడ్. పార్టీకి నష్టం చేసేలా ఇష్టమొచ్చిన కామెంట్స్ చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నారు. త్వరలో బిజేపిలోని కేసిఆర్ కోవర్టుల పేర్లు మీడియా ముఖంగా వెల్లడిస్తానని తెలిపారు నందీశ్వర్ గౌడ్.ఇదిలా ఉంటే ఇప్పటికే తెలంగాణ బిజేపిలోకి ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన సీనియర్లు సైతం ఇప్పుడు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, విజయశాంతి ఇలా చెప్పుకుంటూ పోతే మరికొందరు బయటపడుతున్నారు. తెలంగాణాలో బిజెపి సత్తా చూపిస్తాం వచ్చేస్తున్నాం అంటూ గొప్పలు చెప్పివారు సైలెంట్ అయిపోయారు. తెలంగాణలో ఆపరేషన్ ఆకర్ష్ అంటూ ఇతర పార్టీ నేతలకు గాలం వేసేందుక ఏర్పాటు చేసిన చేరికల కమిటీ చైర్మెన్ ఈటెల సైతం విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల పొంగులేటి, జూపల్లి వంటి కీలకనేతలను బిజెపిలోకి లాగేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. అంతే కాదు వారిని ఆహ్వానించడానికి వెళ్లిన ఈటెలను, నువ్వే కాంగ్రెస్‌లోకి వచ్చేయమంటూ ఒప్పించే ప్రయత్నం చేసారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఇలా తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తామంటూ ఏర్పడ్డ బీజేపీ వలసల కమిటి పనితీరు అంతంత మాత్రంగానే ఉంది. దీనికి తోడు కీలక నేతల మధ్య అంతర్గత విభేదాలు పచ్చగడ్డి వెయ్యకున్నా భగ్గుమంటూనే ఉన్నాయి. ఈటెలకు వ్యతిరేకంగా బండి టీమ్ పని చేస్తుందనే విమర్శలు ఓవైపు. పార్టీలో ఉండాలా పొంగులేటి చెప్పినట్లు గోడ దూకేద్దామా అనే సందేహం ఈటెల ఉన్నట్లు తెలుస్తోంది. కొండా విశ్వేశ్వరరెడ్డి సైతం బీజేపితో అంటిముట్టనట్లు వ్యవహరించడం అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఏదోరోజు ఆయన జారుకుంటారా అనే వార్తులు చక్కర్లు కొడుతున్నాయి. వీరి తీరు ఇలా ఉంటే విజయశాంతి సైతం బిజెపిలో ఇదివరకు ప్రదర్శించిన జోష్ తగ్గించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలా ఓ వైపు తెలంగాణలో కీలక నేతలను తమ పార్టీలోకి లాగుతూ బలం పెంచుకునే దిశగా కాంగ్రెస్ వేగంగా అడుగులువేస్తుంటే, కేంద్రంలో చక్రం తిప్పుతున్న బిజేపి మాత్రం తెలంగాణలో అంతర్గత కుమ్ములాటలతో అయోమయంలో పడింది. కాంగ్రెస్‌లో విభేదాలు లేవా అని కాదు పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఎన్ని ఉన్నా తెలంగాణాలో కీలక నేతలను ఆకర్షించడంలో కాంగ్రెస్ ఓ నాలుగు ఆకులు ఎక్కువే చదివిందని చెప్పవచ్చు. తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీలో అంతర్గత కుమ్ములాటలపై బిజేపి కేంద్ర పెద్దలు తీవ్ర అసంతృగా ఉన్నట్లు తెలుస్తోంది.

# భారతదేశపు మొట్టమొదటి ఐపిఎస్ అధికారిణి కిరణ్ బేడీ

**- నేడు ఆమె జన్మదినం**

ఐపిఎస్ 1972 బ్యాచ్‌కు చెందిన కిరణ్ బేడీ పోలీసు శాఖలో అనేక పదవులు చేపట్టి, అనేక సంస్కరణలు చేపట్టి, మెగసెసె అవార్డుతో సహా పలు అవార్డులను పొందిన డైనమిక్ పోలీస్ ఆఫీసర్. బ్యూరో అఫ్ పోలీస్ రీసెర్చి అండ్ డెవెలప్‌మెంట్ డైరెక్టర్ జనరల్ గా పనిచేస్తూ డిసెంబర్ 2007లో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకొంది. బేడీ 29 మే 2016న పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. బేడీ అమృత్‌సర్ లోనే విద్యాభాసం కొనసాగించింది. 1968–70లో రాజనీతి శాస్త్రంలో పంజాబ్ విశ్వవిద్యాలయం, చండీగర్ నుంచి ఎం.ఏ.పట్టా పొందినది. ఉద్యోగంలో చేరిన తరువాత 1988లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో డిగ్రీ పట్టా పొందినది. 1993లో ఢిల్లీ ఐ.ఐ.టి. పి.హెచ్.డి. పట్టాను ప్రధానం చేసింది. కిరణ్ బేడీ చిన్న వయస్సులో మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందినది. గతంలో అఖిల భారత టెన్నిస్ టైటిల్ ను, ఆల్ ఏషియన్ టెన్నిస్ టైటిల్‌ను గెలుపొందింది. 22 ఏళ్ళ వయసులో ఏషియా మహిళల టైటిల్ ను గెలుపొందినది. 1972లో జూలైలో మొట్టమొదటి ఐ పి యస్ గా ఎన్నికైనారు. 1973 జనవరి 26న జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్ సందర్భంగా మొట్టమొదట మహిళా ఐ పి యస్ ను చూసిన ప్రజలు ఆనందాశ్చర్యాలకి లోనయ్యారు. ఆ మరుసటిరోజే అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈమెను అల్పాహారానికి ఆహ్వానించింది. 1982లో ప్రధాని ఇందిరాగాంధి కారుని ప్రవేశంలేని చోట ఆపివుంచిన కారణంతో క్రేన్ సహాయంతో అక్కడనుండి తీయిన్చివేసింది. ఆసమయాన ఆమెచూపిన కర్తవ్యనిర్వాహణపట్ల ముగ్దులైన ప్రజలు ఆమెను క్రేన్ బేడి అని పిలిచేవారు. 1987లో నవజ్యోతి, 1994లో ఇండియావిజన్ పౌండేషన్ అనే రెండు స్వచ్ఛంద సంస్థలను ఏర్పరిచారు.కిరణ్ బేడీ పంజాబ్లో అమృతసర్లో జూన్ 9 1949 న జన్మించింది. ఈమె తల్లిదండ్రులు ప్రకాష్ లాల్ పేష్వారియా ,ప్రేమ్ లత. ఈమెకు ముగ్గురు సోదరులు ఉన్నారు. వారిలో ఈమె రెండవ కుమార్తె. కిరణ్ బేడీ అమృత్‌సర్ లోని ఖాల్సా మహిళల కళాశాలలో రాజనీతి శాస్త్రంలో ఉపన్యాసకురాలిగా (లెక్చరర్) జీవితం ప్రారంభించినది (1970–72) . 1972లో ఆమె ఇండియన్ పోలీస్ సర్వీసుకు ఎంపికైంది. ఢిల్లీలో ట్రాఫిక్ పోలీస్ కమీషనర్‌గా, మిజోరాంలో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా, చండీగర్ లెఫ్టినెంట్ గవర్నర్ సలహాదారునిగా, ఐక్యరాజ్య సమితిలోను పనిచేసింది. ఢిల్లీ ట్రాపిక్ పోలీస్ కమీషనర్ గా ఉన్నప్పుడు రోడ్లపై ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన కార్లను క్రేన్లతో పారద్రోలి క్రేన్ బేడీగా ప్రసిద్ధి చెందినది. తీహారు జైలులో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్ననలను పొందింది. వాటి ఫలితంగా ప్రభుత్వ సర్వీసు రంగంలో రామన్ మెగసెసె అవార్డు పొందినది. 16–07–1972న భారత పోలీస్ వ్యవస్థలోనే సంచలనం చోటు చేసుకుంది. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఒక మహిళ ఐపీఎస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీక రించింది. అమృత్‌సర్‌కు చెందిన డా. కిరణ్ బేడి ఈ ఘనత సాధించి చరిత్ర సృష్టించింది. పంజాబ్ విశ్వవిద్యాలయం నుండి రాజనీతి శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన కిరణ్ బేడి ఢిల్లీ ఐఐటీ సోషల్ సైన్సెస్ విభాగం నుండి డాక్టర్‌ను కూడా పూర్తి చేసింది. ఢిల్లీ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) గా ధైర్యసాహసాలతో తన బాధ్యతలను నిర్వహించింది. 9 వేల మంది ఖైదీలున్న తీహార్ జైలకు బదిలీ అయ్యాక అక్కడ ఖైదీల పట్ల సేవాదృ కృథాన్ని ప్రదర్శించింది. ఎన్నో సంస్కరణలు చేసింది. ఈమె సేవలకు గుర్తింపుగా 1994లో రామన్ మెగసెసే అవార్డు లభించింది. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శికి పౌర పోలీస్ సలహాదారుగా నియమింపబడిన తొలి మహిళ కిరణ్ బేడీ నే కావడం విశేషం. 'ఐ డేర్' పేరుతో తన ఆత్మకథను కూడా రాసుకున్నారు కిరణ్ బేడీ.




## భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా

**-నేడు ఆయన వర్ధంతి**

బిర్సా ముండా ఇతడు ముండా జాతికి చెందిన జానపద నాయకుడు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార్ఖండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు. తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచి పోయాడు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది. ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా.బిర్సా ముండా 1875 నవంబరు 15 ఉలిహాట్, రాంచీ, జన్మించారు.1900 9జూన్ రాంచీ జైలు లో మరణించారు. బ్రిటిషు వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాత్రంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు. కనీసం పాతికేళ్లు కూడా దాటకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ఘనత మరింత ఉత్కృష్టమైనది.బిర్సా ముండా, నవంబర్ 15, 1875, గురువారం రోజున జన్మించాడు. అప్పట్లో ఆచరణలో ఉన్న ముండా ప్రజల ఆచారం ప్రకారం ఆయన పుట్టిన రోజును బట్టి పేరు పెట్టారు. జానపద గేయాలలో కూడా ఈయన జన్మస్థలం ఉలిహటు లేదా చల్కడ్ అన్న అయోమయం నెలకొన్నది. బిర్సా తండ్రి సుగణ ముండా జన్మస్థలం ఉలిహటు. ఉలిహటులో బిర్సా అన్న కొమ్టా ముండా నివసించి ఉండటం వల్ల, ఆయన ఇల్లు ఇంకా అక్కడ శిథిలావస్థలో ఉండటం వల్ల, ఈయన ఉలిహటులో జన్మించాడన్న వాదన ఉంది.బిర్సా తండ్రి సుగుణా ముండా, తల్లి కర్మి హాటు, మరియు అతని తమ్ముడు, పస్నా ముండా, ఉలిహటును వదిలి కూలిపని కోసం బీర్బంకీ వద్ద ఉన్న కురుంబ్దాలో స్థిరపడ్డారు. అక్కడి నుండి బంబాకు తరలి వెళ్ళింది. అక్కడే బిర్సా అక్క చంపా మరియు బిర్సా పుట్టారు.బిర్సా ముండా గుర్తుగా రాంచీలోని విమానాశ్రయానికి బిర్సా ముండా విమానాశ్రయంగా పేరు దీనికి పెట్టడం జరిగింది.

# టీడీపీ, బీజేపీ దోస్తీ కుదిరినట్టేనా

హైదరాబాద్, జూన్ 8 (తీన్మార్ న్యూస్) :

చంద్రబాబు దిల్లీ పర్యటన తర్వాత తెలంగాణలో పొత్తుల టాక్ నడుస్తోంది. టీడీపీ, బీజేపీ వరుసగా అంతర్గత సమావేశాలు నిర్వహిస్తుండడంతో... తెలంగాణ రాజకీయాలు మారబోతున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు అమిత్ షాతో భేటీ తర్వాత తెలంగాణ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. తెలంగాణలో కలిసి పనిచేయాలని టీడీపీ, బీజేపీ నిర్ణయించుకున్నాయని జోరుగా చర్చ జరుగుతోంది. టీడీపీ, బీజేపీ నేతలు విస్తృతస్థాయి సమావేశాలతో బిజీబిజీ అయ్యాయి. చంద్రబాబు దిల్లీ పర్యటన తర్వాత తెలంగాణలో ఎక్కువ చర్చ జరిగింది. తెలంగాణలో ఎన్నికలు తగ్గరపడుతుండడంతో రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి. ప్రధానంగా పొత్తులపై దృష్టిపెట్టాయి. బీజేపీ, టీడీపీ అంతర్గత చర్చలను ప్రారంభించడంతో, దిల్లీలో చంద్రబాబు పర్యటనకు తెలంగాణ రాజకీయాలకు ఏమైనా లింక్ ఉందా? అనే విశ్లేషణలు మొదలయ్యాయి. తెలంగాణలో టీడీపీ ఓటు బ్యాంకు బీజేపీ క్యాష్ చేసుకోవాలని చూస్తుందని తెలుస్తోంది. అందుకే చంద్రబాబు, బీజేపీ పెద్దలతో మీటింగ్ జరిగిందని ప్రచారం జరుగుతోంది.హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ తెలంగాణ టీడీపీ శ్రేణులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఏదో ఒకరోజు తప్పకుండా టీడీపీకి తెలంగాణలో పూర్వవైభవం వస్తుందన్నారు. తెలంగాణలో టీడీపీ అధికారంలో లేకపోయినా పార్టీ శ్రేణుల ఉత్సాహంగా పనిచేస్తున్నాయన్నారు. తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలుస్తోందంటే అందుకు టీడీపీనే కారణం అన్నారు. తెలుగు వాళు ప్రపంచం వ్యాప్తంగా ఉన్నారంటే అది టీడీపీ ఘనతే అన్నారు చంద్రబాబు. ఆనాడు ఐటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇదంతా సాధ్యమైందన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో అడుగడుగునా టీడీపీ పాత్ర ఉందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తో సహా కీలక నేతల చంద్రబాబు పలు కీలక విషయాలు చర్చించినట్లు తెలుస్తోంది. చంద్రబాబు ఢిల్లీ వెళ్లి రావడం, ఆ తర్వాత తెలంగాణలో పొత్తులపై చర్చలు జరుగుతుండటంతో పొత్తులపై బీజేపీ హైకమాండ్ పెట్టిన ప్రతిపాదనల్ని చంద్రబాబు వారితో చర్చించినట్లు తెలుస్తోందితెలంగాణ బీజేపీ నేతలు కూడా వరుసగా పార్టీ శ్రేణులతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ పార్టీ కార్యకర్తలు, నేతలతో మాట్లాడుతున్నారు. త్వరలో ప్రధాని మోదీ, అమిత్ షా, సునీల్ బన్సల్ తెలంగాణ పర్యటనకు వచ్చే అవకాశాలు ఉండడంతో... అన్ని వర్గాల వారితోనూ విస్తృతంగా సంప్రదింపులు జరపునున్నట్లుగా తెలుస్తోంది. అదే విధంగా ఎన్నికల సన్నాహాలు, టీడీపీతో పొత్తులపై అభిప్రాయాలు తెలుసుకోవడంపై బీజేపీ దృష్టిపెట్టినట్లు సమాచారం. అయితే టీడీపీతో పొత్తు ప్రసక్తే లేదని బండి సంజయ్ అంటున్నారు.తెలంగాణలో టీడీపీకి సైలెంట్ ఓటింగ్ ఉందని చంద్రబాబు భావిస్తున్నారు. ముఖ్యనేతలంతా పార్టీని వీడడంతో టీడీపీ కోర్ ఓటర్లు ఆయా పార్టీలకు మళ్లారని, అయితే సమర్థమైన నేతలుంటే తెలంగాణ పార్టీకి పునర్వైభవం వస్తుందని చంద్రబాబు అంటున్నారు. అందుకోసం తగిన ప్రణాళికలు చేస్తున్నారు. ఇటీవల దిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలతో చర్చలు జరిపిన చంద్రబాబు... తెలంగాణలో పొత్తులపై మాట్లాడినట్లు ప్రచారం జరిగింది. తెలంగాణలో బీజేపీకి సహకరించేందుకు టీడీపీ సిద్ధంగా ఉందని చంద్రబాబు సంకేతాలు ఇస్తున్నారంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# ఫోర్త్ సాటర్డే... నో బ్యాగ్ డే

హైదరాబాద్, జూన్ 8 (తీన్మార్ న్యూస్) :

తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి నెల నాలుగో శనివారాన్ని 'నో బ్యాగ్ డే'గా పాటించాలని నిర్ణయించింది. విద్యార్థులు ఆరోజు బ్యాగ్ లేకుండానే స్కూల్‌కు రావాల్సి ఉంటుంది. ఈ మేరకు కొత్త విద్యా సంవత్సరానికి(2023–24) సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ జూన్ 6న జారీ చేశారు. దీంతో ఏడాదిలో మొత్తం 10 రోజుల పాటు పిల్లలు స్కూల్ బ్యాగులు లేకుండానే బడికి వెళ్లనున్నారు. ఆరోజు వారితో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న దానిపై త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేయనున్నారు.గతేడాది పాఠశాలలు తెరిచిన 16 రోజుల తరువాత క్యాలెండర్ విడుదల చేయగా.. ఈసారి పాఠశాలలు పునఃప్రారంభానికి వారం రోజులు ముందుగానే విడుదల చేయడం విశేషం. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఈ విద్యా సంవత్సరం మొత్తం 229 రోజులపాటు పాఠశాలలు పనిచేయనున్నాయి. జూన్ 12న ప్రారంభమయ్యే పాఠశాలలు, వచ్చే ఏడాది ఏప్రిల్ 23తో ముగియనున్నాయి.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న బైక్.. ముగ్గురు మృతి

కాకినాడ, జూన్ 8 (తీన్మార్ న్యూస్) :

కాకినాడ జిల్లాలో గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించారు. తొండంగి మండలం కొత్త ముసలయ్యపేట వద్ద ట్రాక్టర్ను బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ పై నున్న ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. మృతులు యు.కొత్తపల్లి మండలం శ్రీరాంపురం వాసులుగా గుర్తించారు.

## విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంముందు బీజేవైఎం అందోళన

హైదరాబాద్ : విద్యారంగ సమస్యలపై లకిడికాపూల్ లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. రాష్ట్రంలోని ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల వసూళ్లను అరికట్టేందుకు... వెంటనే ఫీజు నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలని అందోళనకారులు డిమాండ్ చేసారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యం కాకుండా పాఠశాలలో మెరుగైన మౌలిక, ఆధునిక వసతులు కల్పిస్తూ... విద్యా శాఖ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి. ఒకే పేరుతో అక్రమంగా నడుస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను నిషేధించాలని నినాదాలు చేసారు. నిరసనకారులు కార్యాలయ గేటు లోపలికి వెళ్లేందుకు యత్నించడం తో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

# స్టార్‌బ్యాట్స్‌మెన్ స్టీవ్ స్మిత్ సెంచరీ

ఓవల్, జూన్8(తీన్మార్ న్యూస్) : భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ రెండవ రోజు ఆట మొదలైంది. ఓవర్ నైట్ స్కోరు 327/3 వద్ద ఆసీస్ బ్యాటింగ్ ఆరంభించింది. ఓవర్ నైట్ స్కోరు 95 పరుగులతో క్రీజులో అడుగుపెట్టిన స్టార్‌బ్యాట్స్‌మెన్ స్టీవ్ స్మిత్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ సెంచరీతో పలు రికార్డులను సొంతం చేసుకున్నాడు. కెరీర్‌లో 31వ టెస్ట్ శతకాన్ని నమోదు చేశాడు. ఈ సెంచరీతో ఇండియాపై అత్యధిక టెస్ట్ సెంచరీలు చేసిన విదేశీ ఆటగాళ్ల జాబితాలో జో రూట్ సరసన స్మిత్ చేరాడు. జో రూట్, స్మిత్ భారత్‌పై చెరో 9 టెస్ట్ సెంచరీలు కొట్టారు. ఇక ఇంగ్లండ్‌లో పర్యటక ఆటగాడిగా స్మిత్‌కు ఇది 7వ సెంచరీగా ఉంది. మరోవైపు ఓవర్ నైట్ స్కోరు 146 పరుగులతో క్రీజులోకి దిగిన ట్రావిడ్ హెడ్ 163 పరుగులు చేశాక ఔటయ్యాడు. సిరాజ్ బౌలింగ్‌లో కీపర్ భరత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. కామెరూన్ గ్రీన్ క్రీజులోకి అడుగుపెట్టాడు. అయితే స్వల్ప స్కోరు 6 పరుగులకే మహ్మద్ షమీ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో రెండో రోజు ఆరంభంలోనే 2 వికెట్లు పడినట్టయ్యింది. కాగా ప్రస్తుతం 93 ఓవర్లు ముగిసేసరికి జట్టు స్కోరు 368/5గా ఉంది.




# రెండో సెషన్‌లో రవీంద్ర జడేజా మాయ

**8 వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా**

ఓవల్, జూన్8(తీన్మార్ న్యూస్) : ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ రెండో రోజు ఆస్ట్రేలియా ఆలౌట్ ప్రమాదంలో పడింది. రెండో సెషన్‌లో రవీంద్ర జడేజా తన మొదటి ఓవర్‌లోనే అలెక్స్ క్యారీ (48)ని ఔట్ చేశాడు. మూడో బంతికి సిక్స్ కొట్టిన అతను తర్వాత రివర్స్ స్వీప్ షాట్ ఆడి ఎల్బీగా వెనుదిరిగాడు.అంపైర్ నాటౌట్ ఇవ్వడంతో భారత్ రివ్యూ తీసుకుని వికెట్ సాధించింది. దాంతో, 51 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. నాథన్ లియాన్, కెప్టెన్ ప్యాట్ కమిన్స్(8) క్రీజులో ఉన్నారు.మిచెల్ స్టార్క్ ఔటయ్యాక క్యారీ, కమిన్స్ జాగ్రత్తగా ఆడి స్కోర్ 450 దాటించారు. 115.2 ఓవర్లకు ఆసీస్ స్కోర్.. 454/8.ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ÷నైల్ రెండో రోజు భారత బౌలర్లు జోరు కొనసాగించారు. తొలి సెషన్‌లో కీలకమైన మూడు వికెట్లు పడగొట్టారు. దాంతో, ఆస్ట్రేలియాలో లంచ్ బ్రేక్ సమయానికి 7 వికెట్ల నష్టానికి 422 రన్స్ కొట్టింది. కీపర్ అలెక్స్ క్యారీ (22), కెప్టెన్ ప్యాట్ కమిన్స్(2) క్రీజులో ఉన్నారు. మిచెల్ స్టార్క్ ఔటయ్యాక వీళ్లు జాగ్రత్తగా ఆడి స్కోర్ 400 దాటించారు. ఓవర్ నైట్ స్కోర్ 95తో రెండో రోజు క్రీజులోకి వచ్చిన స్టీవ్ స్మిత్(121) సెంచరీ సాధించాడు. సిరాజ్ ఓవర్లో రెండు ఫోర్లు బాది వందకు చేరువయ్యాడు.మరోవైపు దూకుడు పెంచిన ట్రావిస్ హెడ్(163) డబుల్ సెంచరీ దిశగా వెళ్తున్నాడు. ప్రమాదకరమైన ఈ జోడీని సిరాజ్ విడదీశాడు. హెడ్‌ను ఔట్ చేసి టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. ఆ తర్వాత షమీ అద్భుత బంతితో ఐపీఎల్ సెంచరీ హీరో కామెరూన్ గ్రీన్(6)ను పెవిలియన్ పంపాడు. సెంచరీ కొట్టిన స్టీవ్ స్మిత్(121)ను లార్డ్ శార్దూల్ బౌల్డ్ చేశాడు. రెండో సెషన్‌లో తన తొలి ఓవర్‌లోనే అతను స్మిత్‌ను వెనక్కి పంపాడు. ఆ తర్వాత వచ్చిన కీపర్ అలెక్స్ క్యారీ (8), మిచెల్ స్టార్క్(0)తో ఇన్నింగ్స్ నిర్మించాలి అనుకున్నాడు. కానీ, సిరాజ్ ఓవర్లో అక్షర్ పటేల్ ఒంటి చేత్తే విసిరిన త్రోకు స్టార్క్ రనౌటయ్యాడు. దాంతో, ఆసీస్ 7 వికెట్లు కోల్పోయింది.



# సెమీఫైనల్స్‌కు ఇగా స్వైటెక్

పారిస్, జూన్8(తీన్మార్ న్యూస్) : వరల్డ్ నంబర్ వన్, టాప్ సీడ్ ఇగా స్వైటెక్ ఫ్రెంచ్ ఓపెన్ విమెన్స్ సింగిల్స్‌లో సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. టోర్నీలో ఇప్పటిదాకా ఒక్క సెట్ కూడా కోల్పోని స్వైటెక్ అదే జోరును కొనసాగిస్తూ క్వార్టర్స్‌లో అమెరికా టీనేజర్ కొకొ గాఫ్ పని పట్టింది. బుధవారం ఏకపక్షంగా సాగిన పోరులో స్వైటెక్ (పోలాండ్) 6?4, 6?2తో ఆరో సీడ్ గాఫ్‌ను చిత్తు చేసింది. గాఫ్‌తో ముఖాముఖి రికార్డును 7-0కు పెంచుకుంది. సెమీస్‌లో ఆమె బీట్రిజ్ హదాద్ పోటీ పడనుంది. మరో క్వార్టర్ ఫైనల్లో 14వ సీడ్ హదాద్ (బ్రెజిల్) 3-6, 7-6 (7/5), 6-1తో జబెర్ (ట్యునీసియా)కు షాకిచ్చి సెమీస్‌లో అడుగు పెట్టింది. మెన్స్ సింగిల్స్ క్వార్టర్స్‌లో జర్మనీ స్టార్ 22వ సీడ్ జ్వెరెవ్ 6-4, 3-6, 6-3, 6-4తో యిచెవర్ (అ÷-జంగ్గ÷ంటీనా)ను ఓడించి సెమీస్ చేరాడు.



# రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న మొయిన్ అలీ

లండన్, జూన్8(తీన్మార్ న్యూస్) : రెండేళ్ల క్రితం టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించిన ఇంగ్లండ్ వెటరన్ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నాడు. దీంతో 35 ఏళ్ల అలీని ఈనెల 16 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే యాషెస్ టెస్టు సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టుకు ఎంపిక చేశారు. గాయపడ్డ స్పిన్నర్ జాక్ లీచ్ స్థానంలో అలీని జట్టులోకి తీసుకున్నట్టు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు బుధవారం ప్రకటించింది. ఇక, రిటైర్మెంట్ వెనక్కి తీసుకునే విషయంలో అలీని కెప్టెన్ బెన్ స్టోక్స్, కోచ్ బ్రెండన్ మెకల్లమ్ ఒప్పించినట్టు సమాచారం.



PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM